సమావేశము – IX
వాల్యూము – I
నెం. 10

వెల : రూ. 25–00
25 మార్చి, 2018
ఆదివారం,
(శక సం. 1940,
చైత్ర శు. 8–9)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

I. 1. ప్రకటన ... 1
2. ప్రశ్నోత్తరాలు
II. సభా కార్యక్రమం: ... 20
ప్రత్యేక ప్రస్తావనలు
పిటిషన్స్
III. ప్రభుత్వ బిల్లులు ... 21

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. కమలాకర్ |
| | | శ్రీమతి అలివేలు |
| | | శ్రీ ఎమ్. కృపాకర్ రావు |
| | | శ్రీమతి బి. ప్రమీల |
| | | శ్రీమతి యస్. నాగమణి |
| | | శ్రీ డి. శ్రీనివాసులు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (తొమ్మిదవ సమావేశము – పదవ  రోజు)

## ఆదివారం, మార్చి 25, 2018

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

ANNOUNCEMENT

**MR. CHAIRMAN:-** I am to announce to the House that I have received following message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 24th March, 2018:

1. The Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018 (L.A.Bill No.1 of 2018).

2. The Telangana Medical Practitioners Registration (Amendment) Bill, 2018 (L.A. Bill No.2 of 2018).

3. The Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018 (L.A. Bill No.3 of 2018).

4. The Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 (L.A. Bill No.4 of 2018).

5. The Telangana Police (Selection and Appointment of Director General of Police (Head of Police Force) Bill, 2018 (L.A. Bill No.5 of 2018).

6. The Telangana (Compulsory Teaching and Learning of Telugu in Schools) Bill, 2018 (L.A. Bill No.6 of 2018).

The above Bills will be taken-up today. Now, Question Hour.

### ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లు

ప్రశ్న నెం.2602 (81)

సర్వశ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి మరియు ఎం.ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సీ.లు:– గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, విద్యా సంస్థలలో ప్రయోగాత్మకంగా ప్రీపెయిడ్  విద్యుత్తు మీటర్లులను బిగిస్తున్న  విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ)  ఈ విధంగా చేయడానికి గల కారణాలేమిటి; ఇందువల్ల వినియోగదారులకు ఒనగూరే ప్రయోజనాలేమిటి?

**గౌరవ ఇంధన  శాఖ మంత్రి (శ్రీ.జి. జగదీష్ రెడ్డి):–** అ) అవునండీ.

ఆ) ఇప్పటి వరకు 3318 ప్రీ–పెయిడ్ మీటర్లను బిగించడమయింది.

ఇ) వినియోగదారులు రోజువారి ప్రాతిపదకన వారి వినియోగం, బిల్లు మొత్తాన్ని పరవేక్షించవచ్చును. వారు విద్యుత్తు పరిరక్షణ పద్ధతులను కూడా పాటించి, అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లను స్విచ్ ఆఫ్ చేయడం ద్వారా వారి వినియోగాన్ని తగ్గించుకోవచ్చును.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్):–** అధ్యక్షా, విద్యుత్తు బిల్లులు సరిగా చెల్లించడం లేదనే ఉద్దేశ్యంతో ఈ ప్రీ పెయిడ్ విద్యుత్ మీటర్లను ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో బిగిస్తున్నారనే సమాచారం మాకుంది. అయితే ఏ రకంగా ప్రీ పెయిడ్ చేయాలి, అసలు టారిఫ్ ఎలా ఉంటుంది? ఎన్ని యూనిట్లకు ఎంత చెల్లించాలనే టారిఫ్ ఏమైనా నిర్ణయించారా? చాలామంది అంటున్నదేమంటే – బకాయిల సమస్యలతోటే ఈ ప్రీ పెయిడ్ విద్యుత్ మీటర్లను బిగిస్తున్నారనే మాట వినబడుతోంది. అసలు ఆ రకమైన అభిప్రాయం మన విద్యుత్తు

పంపిణి సంస్థలకు ఉన్నదా? మూడు – 24 గంటలు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం వల్లే బిల్లులు ఎక్కువ వస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ 24 గంటల సరఫరా విషయం కూడా స్పష్టం చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు – హైదరాబాద్):–** ప్రీ పెయిడ్ విద్యుత్ మీటర్ల ఏర్పాటును కేవలం గవర్నమెంటు ఆఫీసులకే పరిమితం చేస్తున్నారా లేక గృహ వినియోగదారులకు కూడా వర్తింపజేస్తున్నారా? రీఛార్జ్ సిస్టం ఎలా ఉంటుంది? నేను రూ.500లు ముందు పే చేసి పది యూనిట్లు వాడుకుంటే, పదకొండో యూనిట్‌కి వచ్చేసరికి ఆటోమేటిక్‌గా పవర్ కట్ అయిపోతుందా? దానికి ఏమైనా ఇబ్బందులు వస్తాయా? ఇప్పుడున్న మీటర్లలో నా దగ్గర ఆరు నెలల్లో మూడు మీటర్లు కాలిపోయాయి. నాణ్యత లేని మీటర్లు బిగించి, కాలిపోయినపుడు వాటిని రీప్లేస్ చేయడానికి అయ్యే భారాన్ని వినియోగదారుల మీద వేస్తున్నారనే భావన కలుగుతోంది. మీటరు ఫిక్స్ చేసినపుడు దానికి రెండు, మూడు సంవత్సరాల గ్యారంటీ ఇచ్చే పద్ధతి ఉందా? ఆరు నెలల్లో మూడు మీటర్లు కాలిపోతే దాని భారం వినియోగదారుని మీద పడుతోంది. క్వాలిటీ మీటర్స్ విత్ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉందా?

**శ్రీ జి. జగదీష్‌రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, టారిఫ్‌లో ఏమైనా తేడా ఉంటుందా అని అడిగారు. తేడా ఏమీ ఉండదు, టారిఫ్ అలాగే ఉంటుంది. ప్రస్తుతం ఉన్న మీటర్ల స్థానంలో ఈ ప్రీ పెయిడ్ మీటర్లు అమర్చడం జరుగుతుంది. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడం వల్లే ఈ మీటర్లు ఫిక్స్ చేస్తున్నారనే భావన ఉందని వారు చెప్పారు. అది కూడా ఒక కారణం అయినప్పటికీ, ప్రభుత్వ కార్యాలయాలలో కొన్ని సందర్భాలలో అవసరమున్నా లేకపోయినా విద్యుత్‌ను వాడుతున్నారు. బయటకు వెళ్లినపుడు ఫ్యాన్స్ బంద్ చేయకపోవడం, లేకపోతే రాత్రి వేళల్లో లైట్లు ఆపుచేయకపోవడం జరుగుతోంది. దీని వలన కొంత విద్యుత్తు దుబారా జరుగుతోంది. ఈ దుబారాను అరికట్టడానికి ఈ చర్యలు తీసుకుంటున్నాం. ఆఫీసులో లైటు, ఫ్యాన్ నడుస్తుందా అనే విషయం ముందే తెలుస్తుంది. ఇంకా ఎంత ఎమౌంటు వుంది, ఎంత కట్ అయిందనే విషయం ముందే తెలుస్తుంది. ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. దీని వల్ల విద్యుత్ వినియోగం తగ్గించే అవకాశం కూడా కలుగుతుంది.

ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న చర్చ మీకు తెలుసు. వీలైనంత వరకు విద్యుత్ వాడకాన్ని తగ్గించమని చెబుతున్నారు. ఎందుకంటే విద్యుత్పత్తి చేయడం వల్ల వస్తున్న కాలుష్యాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి, ఎర్త్ అవర్‌ను పాటించే పరిస్థితి ఏర్పడింది, వీలైనంత తక్కువ విద్యుత్ వినియోగం ఉండేలా చూడవలసిన అవసరం వచ్చింది. అందులో భాగంగా తీసుకుంటున్న చర్యలలో ఇది మొదటి చర్య.

సభ్యులు ప్రభాకర్ రావు గారు మాట్లాడుతూ, గృహ వినియోగదారులకు కూడా వర్తింపజేస్తారా అని అడిగారు. తప్పకుండా ప్రైవేటు వినియోగదారులకు కూడా దీన్ని అంచలవారీగా వర్తింపజేసే అవకాశంఉంది. మొట్టమొదటిసారిగా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రయోగాత్మకంగా దీన్ని తీసుకోవడం జరిగింది. ఈ మీటర్లకు గ్యారంటీ ఏమైనా ఉందా అని వారు అడిగారు. ఐదు సంవత్సరాల వరకు గ్యారంటీ ఉంటుంది, కాలిపోయినా చెడిపోయిన సంబంధిత కంపెనీయే కొత్త మీటరు బిగిస్తుంది.

24 గంటల విద్యుత్ సరఫరా గురించి బయట కొంత ప్రచారం జరుగుతోంది, ఈరోజు పేపర్లలో కూడా వచ్చింది, 24 గంటల విద్యుత్ సరఫరా వల్ల భూగర్భ జలాలు ఎండిపోతున్నాయనే మాట ఎంత వరకు కరెక్ట్ అని అడిగారు. ఈ రాష్ట్రంలో ఏ రకమైన అభివృద్ధి జరగడానికి ఇష్టం లేని వాళ్లున్నారు. దాంట్లో ప్రత్యేకించి వ్యవసాయానికి విద్యుత్ 24 గంటలు రావడం ఇష్టం లేని వాళ్లు కూడా ఉన్నారు. ప్రజలందరూ సంతోషపడుతున్నారు, కొంత మందికి మాత్రం నిద్ర పట్టడం లేదు. వాళ్లే ఇటువంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇంట్లో అయినా, బావి దగ్గరైనా ఎంత నీళ్లు అవసరమో అన్నే వాడుకోవాలి. ఇది ప్రాథమిక విషయం. వ్యవసాయం చేసే రైతులకు ఇది తెలుసు. వర్షాకాలం కంటె ఎండాకాలంలో వ్యవసాయం తక్కువే చేస్తారు. వానాకాలం నాలుగు ఎకరాలు నాటు పెట్టుకున్న రైతు, కొంచెం తెలివి ఉన్న రైతు, వ్యవసాయం తెలిసిన రైతు, యాసంగిలో తప్పకుండా నీళ్లు తగ్గుతాయి కాబట్టి రెండు, రెండున్నర ఎకరాలు వేసుకుంటాడు. ఇటువంటి వారికి ఇబ్బంది లేదు. ఒక రెండు, మూడు మళ్లు తగ్గుతాయి. ఎందుకంటే మార్చి నెల వచ్చేసరికి పంట పొట్టకు వస్తుంది కాబట్టి ఎక్కువ నీళ్లు కావాలి. అప్పటికే భూగర్భ జలాలు వాడి వాడి ఉంటారు కాబట్టి తగ్గుతాయి. పైనుంచి వచ్చేది లేదు, సప్లిమెంటరీ ఉండదు, కేవలం భూగర్భం నుంచే తీసుకోవాలి. ఇంకోటి ఏమిటంటే, ఎండాకాలంలో వాటర్ ఎవాపరేషన్ ఉంటుంది. ఈ కారణాల వల్ల సహజంగానే

ఒకటి, రెండు మళ్లు ఎండిపోతాయి. అది పూర్వం నుంచీ ఉన్నది, కొత్తగా 24 గంటల విద్యుత్ వల్ల జరుగుతున్నది కాదు.

24 గంటలు ఇచ్చినంత మాత్రాన, 24 గంటలపాటు మోటరు వేసుకోమని చెప్పడం కాదు. ఎంత నీళ్లు అవసరమో అంతే వాడుకోవాలి. తెలంగాణ రాష్ట్రానికి, కెసిఆర్ గారికి దేశ వ్యాప్తంగా వచ్చిన పేరును చూసి ఇష్టపడక, ఈర్ష్యతో కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారే తప్ప 24 గంటలు విద్యుత్ ఇవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయనే మాట సత్యదూరం. 24 గంటల విద్యుత్ ఉందని చెప్పి ఇళ్లల్లో రాత్రి, పగలు లైట్లు వేసి పెడుతున్నారా? పగలు బంద్ చేసుకుంటున్నారు కదా, అలాగే వ్యవసాయానికి సంబంధించి బావుల దగ్గర చేసుకోవాలి. ఆ పద్ధతిలో వ్యవసాయం చేసుకునే వారికి ఇబ్బంది లేదు. 24 గంటల విద్యుత్ వల్లే భూగర్భ జలాలు ఎండిపోతున్నాయన్నది సత్యదూరమైన మాట అని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు మాట్లాడుతూ, మీటర్లు ఛేంజ్ చేయడానికి పైసలు తీసుకుంటున్నారని చెప్పారు. ఆ విషయం మాకు రాసి ఇవ్వండి, సంబంధిత వాళ్ల మీద చర్యలు తీసుకుంటాం. మీరు చెబుతున్న మీటర్లకు కూడా ఐదు సంవత్సరాల గ్యారంటీ ఉంది. ఐదు సంవత్సరాల తర్వాత మీటరు చెడిపోయినా, మార్చాలన్నా వినియోగదారుడే ఖర్చు భరించాల్సి ఉంటుంది. కానీ, ఐదు సంవత్సరాల లోపైతే కంపెనీ వాళ్లే వచ్చి ఉచితంగా బిగించవలసిన అవసరం ఉంది. ప్రీ పెయిడ్ మీటర్ల రీఛార్జ్ ఆన్‌లైన్‌లో చేసుకునే అవకాశం ఉంది.

## మున్సిపాలిటీలు మరియు కార్పోరేషన్లలో ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లు

ప్రశ్న నెం.2561 (82)

సర్వశ్రీ డి. రాజేశ్వర రావు మరియు సభావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సీ.లుః- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఉపాధికల్పన, షాపుల కేటాయింపు, కాంట్రాక్టులు మున్నగు విషయాలలో మున్సిపాలిటీలు/కార్పొరేషన్లలో ఎస్‌సిలకు, ఎస్‌టీలకు వరుసగా 15 శాతం, 9 శాతం రిజర్వేషన్లను అమలు చేయడమవుతున్నదా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ. కె.తారక రామారావు):-** అ) ఉపాధికల్పన, మున్సిపల్ షాపుల కేటాయింపు, కాంట్రాక్టుల విషయాలలో ఎస్‌సిలకు, ఎస్‌టీలకు 15 శాతం, 6 శాతం రిజర్వేషనును అమలు చేయడమవుతున్నది.

ఆ) (i) మంజూరైన మొత్తం పదవులు 5228 వీటిలో 800 పదవులు ఎస్‌సి సామాజిక వర్గానికి రిజర్వు చేయడమయింది. 1891 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఎస్‌టి సామాజిక వర్గానికి రిజర్వు చేసిన 320 పదవులకు గాను 84 మంది పని చేస్తున్నారు.

(ii) పట్టణాస్థానిక సంస్థలలో 3862 మున్సిపలు షాపులున్నాయి. ఎస్‌సి సామాజిక వర్గానికి రిజర్వు చేయబడిన 580 షపులకు గానూ 413 షాపులను కేటాయించడ మయింది. ఎస్‌టి సామాజికవర్గానికి రిజర్వు చేయబడిన 232 షాపులకుగానూ 154 షాపులను కేటాయించడమయింది.

(iii) పట్టణ స్థానిక సంస్థలలో 2120 ప్రస్తుత కాంట్రాక్టులు ఉన్నాయి. ఎస్‌సి సామాజికవర్గానికి రిజర్వు చేయబడిన 318 కాంట్రాక్టులకు గాను 284 కాంట్రాక్టులను కేటాయించడమయింది. ఎస్‌టి సామాజిక వర్గానికి రిజర్వు చేయబడిన 127 కాంట్రాక్టులలో 88 కాంట్రాక్ట్‌లను కేటాయించడమైంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్):-** అధ్యక్షా, మంత్రిగారికి ధన్యవాదాలు, మంచి సమాధానం ఇచ్చారు. మంజూరైన మొత్తం పదవులు 5228 కాగా వీటిలో 800 పదవులు ఎస్‌సి సామాజికవర్గానికి రిజర్వు చేయడమయిందని, అందులో1891 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, ఎస్‌టి సామాజికవర్గానికి రిజర్వు చేసిన 320 పదవులకు గాను 84 మంది పని చేస్తున్నారని చెప్పారు. పట్టణ ప్రాంతాలల లోని మున్సిపాలిటీలలో వీళ్లకు షాపుల కేటాయింపు వివరాలు కూడా చెప్పారు. కానీ ఎన్నికల విషయానికి వచ్చేసరికి, మున్సిపాలిటీలలో మరియు మున్సిపల్ కార్పొరేషన్లలో ఎస్టీలకు ఆరు శాతం రిజర్వేషన్ కల్పించడం లేదు. మొన్న గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరిగాయి, గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 150 డివిజన్లు ఉన్నాయి. అందులో ఒక్కటి మాత్రమే ఎస్టీలకు రిజర్వ్ చేయడం జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్టీలకు ఆరు శాతం రిజర్వేషన్ పాటించాలి. 2001, 2011, అంతకు ముందు ఒకసారి, ఈవిధంగా మూడుసార్లు జనగణన జరిగింది. మూడు సార్లు జనగణన జరిగితే, ప్రతి పది సంవత్సరాలకు ఒక శాతం పెరిగినా ఇపుటి వరకు ఎస్సీ, ఎస్టీలకు మూడు శాతం చొప్పున

అదనంగా రిజర్వేషన్ పెరగాల్సివుండె. కానీ ఆమేరకు ఇవ్వలేదు. గత ప్రభుత్వాలు 30 సంవత్సరాల నుంచి పెరిగిన రిజర్వేషన్ ఇవ్వకుండా ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేశాయి. ఆ రకంగా చూసుకుంటే ఎస్సీ, ఎస్టీలకు మూడు లక్షల ఉద్యోగాలు 30 సంవత్సరాలలో పోయినట్లయింది. అధికారులను అడిగితే, పట్టణ/నగర ప్రాంతాలలో మీ జనాభా ఒక్క శాతమే ఉందని, జనాభా ప్రకారమే రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెబుతున్నారు. నేను అనేక సార్లు రిప్రజెంట్ చేయడం జరిగింది. మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పోరేషన్లలో జనాభా ప్రాతిపదికన కాకుండా రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ కనుక ఇస్తే, ఎస్సీ ఎస్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ వి. భూపాల్‌రెడ్డి (స్థానికసంస్థలు - మెదక్):-** అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం. యూసఫ్‌గూడలో ఎంపి, ఎమ్మెల్యే కాలనీ ఉంది. ఆ కాలనీ గుండా ఐదారు కాలనీలకు దారి ఉంది. ప్లజెంట్ కాలనీ, పోలీసు ఆఫీసర్స్ కాలనీ, ఆ పైకి బొరబండకు మరియు ఇతర కాలనీలకు దారి ఉంది. అయితే ఆ కార్నర్‌లో 150 గజాలతో జూబ్లీహిల్స్ సొసైటీ వాళ్లు రెండు ప్లాట్లను షాపులకు కేటాయించడం జరిగింది. అక్కడి నుంచి ముందుకు పోవాలంటే చాలా కష్టంగా ఉంది, రెండు మూడుసార్లు ఈ విషయాన్ని జిహెచ్‌ఎంసి వాళ్ల దృష్టికి కూడా తీసుకెళ్లాను. అధ్యక్షా, నేను వేసిన ప్రశ్న రాలేదు కనుక, అవకాశం వస్తే మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. నేను రిక్వెస్టు చేస్తున్నాను, ఇదొక ముఖ్యమైన సమస్య.

అదే కాలనీలో ఒక మంచి వాకింగ్ ట్రాక్ ఉన్న నర్సరీ ఉంది. దానికి నర్సరీ అని పేరు పెట్టారు, అయితే ఆ కాలనీ వాసులంతా ఏమంటున్నారంటే, నర్సరీ అని గాకుండా దానికి అశోక్‌బాగ్ అని పేరు పెడితే బాగుంటుందని అంటున్నారు, కాబట్టి దాని గురించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మూడు- ఆ కాలనీ మాజీ ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి గారి హయాములో ఏర్పడింది. ఆ కాలనీవాసులంతా నాతో ఏమని రిక్వెస్ట్ చేశారంటే- సార్ మీరు ఎలాగు సభలో ప్రశ్న వేస్తారు కదా, ప్రభుత్వంతో మీరు పర్మిషన్ ఇప్పిస్తే విజయభాస్కర్ రెడ్డిగారి విగ్రహాన్ని కాలనీలో మేమే ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. ఒకవేళ అవకాశం ఉంటే అనుమతి ఇవ్వండి లేకపోతే లేదు. విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకరావలసిన బాధ్యత నామీద ఉంది కాబట్టి ప్రస్తావించాను. జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ వాళ్లు అనుమతించిన ఆ రెండు ప్లాట్లలోని షాపుల పైన, వాకింగ్ ట్రాక్‌కి అశోకబాగ్ అనే పేరు పెట్టడానికి త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజక వర్గం):-** అధ్యక్షా, ఉపాధి కల్పన మరియు మున్సిపల్ కాంప్లెక్స్‌లలో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్ పాటిస్తున్నామని మంత్రిగారు తన సమాధానంలో చెప్పారు, చాలా సంతోషం. రాములు నాయక్ గారు అడిగిన విషయంపై కూడా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నాం. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెటులో కుల వృత్తులకు పెద్ద పీట వేసి, నాయీబ్రాహ్మణులు, రజకులు, వడ్డెర సంఘాలకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేశారు. ఈ కుల వృత్తుల వారికి రిజర్వేషన్ ప్రకారం మున్సిపల్ కాంప్లెక్సులలో షాపులు కేటాయిస్తే కుల వృత్తులు నడుపుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆవిధంగా ఏమైనా కేటాయింపులు చేస్తారా? చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానికసంస్థలు - ఖమ్మం):-** అధ్యక్షా, మున్సిపల్ కార్పోరేషన్లలో ఎస్సీ, ఎస్టీ సొసైటీలకు కొన్ని పనులను రిజర్వ్ చేసేవాళ్లు, టెండర్లో పాల్గొనే ఎస్సీ, ఎస్టీలు గతంలో ఇ.ఎం.డి. కట్టేవారు కాదు. ఇ.ఎం.డి. కట్టకుండానే మిగతా వాళ్లతో కలిసి టెండర్లు వేసేవాళ్లు, ఇ.ఎం.డి. లేకుండానే ఎస్సీ, ఎస్టీ వడ్డెర సంఘాల వారికి టెండర్లు అవార్డ్ చేసే వారు. రాష్ట్రంలోనైతే నాకు ఐడియా లేదు కానీ, ఇప్పుడు ఖమ్మం కార్పోరేషన్లోనైతే ఆ సిస్టం లేదు. మంత్రిగారిని కోరేదేమంటే- గతంలోలాగా ఇ.ఎం.డి. లేకుండా ఎస్సీ, ఎస్టీ, వడ్డెర సంఘాలకు కాంట్రాక్ట్ వర్క్స్ ఇచ్చే పద్ధతిని కంటిన్యూ చేస్తారా? ఇప్పుడేమైనా సిస్టం మార్చారా? చెప్పాలని కోరుతున్నాను.

10.20 ఉ.

**శ్రీ కె. తారక రామారావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఒక ముఖ్యమైన విజ్ఞప్తి. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారికి రాజ్యాంగపరంగా కొన్ని హక్కులు సంక్రమిస్తాయి. దానికి సంబంధించిన ప్రశ్నలు వచ్చినప్పుడు, వాటికే పరిమితమైతే మంచిదని నా విజ్ఞప్తి. తమరు కూడా వారిని అదే విధంగా ఆదేశించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను సవివరంగా సమాధానం చెప్పినట్లు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 శాతం, 6 శాతం ఉన్నట్లుగా అదే పద్ధతిలో ఇప్పటికీ కూడా కొనసాగిస్తున్నాం. గౌరవ సభ్యులు రాములు నాయక్ మాట్లాడుతూ, హైదరాబాదులో గానీ లేదా మునిసిపల్ ఎన్నికలు జరిగిన ఇతర ప్రాంతాలలో గానీ ఆయా ప్రాంతాలలో, ఆయా పట్టణాలలో ఉండే జనాభా కంటే కూడా, రిజర్వేషన్ల

ప్రకారం మాకు షెడ్యూల్ ద్వారా రావలసింది మాకు రావాలి. మాకు హైదరాబాదులో 150 సీట్లకు గాను ఒక్కటే సీటు వచ్చిందన్నారు.

అధ్యక్షా, వాస్తవంగా, ఇది మా పరిధి కాదు. ఎలక్షన్ కమీషన్ పరిధిలో ఉంటుంది. మమ్మల్ని ఎప్పుడడిగినా ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాలు, ఓటర్ల లిస్ట్ అడుగుతారు తప్ప, రిజర్వేషన్లు ఖరారు చేయడమనేది ఎలక్షన్స్ కమీషన్ పరిధిలో ఉంటుంది. స్థానిక సంస్థలైతే స్టేట్ ఎలక్షన్ కమీషన్, రాష్ట్ర ఎన్నికలైతే జాతీయ ఎలక్షన్ కమీషన్ పరిధిలో ఉంటుంది. తమరికి తెలుసు. కాబట్టి, మా పరిధి పరిమితమైనప్పటికీ వారు లేవనెత్తిన అంశం తీవ్రత దృష్ట్యా తప్పకుండా స్టేట్ ఎలక్షన్ కమీషన్ దృష్టికి తీసుకువెళ్తాం.

అధ్యక్షా, వారు ప్రస్తావించక పోయినా కూడా, కేటాయించిన పదవులలోనే కాదు, నియామకాలలో కూడా గ్యాప్స్ ఉన్నాయని నేను చెప్తున్నాను. కొన్ని కేటాయింపుల్లో ఈ గ్యాప్స్ కూడా ఎందుకున్నాయంటే, షాపుల కేటాయింపుల విషయంలో కొన్ని చోట్ల కోర్టులకు పోతున్నారు. కేటాయించిన వెంటనే, వారికి కేటాయించ కూడదు, వీరికి కేటాయించ కూడదు లేదా ప్రొసీజర్ ఫాలో కాలేదంటూ కొన్ని సందర్భాలలో కోర్టుకు పోతున్నారు. దానివల్ల కూడా కొన్ని ఇబ్బందులున్నాయి. దానితోపాటుగా నియామకాల విషయంలో కూడా కొన్ని గ్యాప్స్ ఉన్నాయి. ఆ గ్యాపులను కూడా మనం టి.ఎస్.పి.ఎస్.సి.కి నోటిఫై చేశాం. తద్వారా ఆ గ్యాపులను ఫిలప్ చేస్తాం. మునిసిపల్ కమీషనర్ క్యాడర్‌లో ఉన్నాయి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కేటగిరిలో ఉన్నాయి, హెల్త్ అసిస్టెంట్ క్యాడర్‌లో ఉన్నాయి. ఆ గ్యాప్స్ అన్నింటినీ కూడా తప్పకుండా భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను.

ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారి గురించి మరొక ముఖ్యమైన విషయాన్ని రాములు నాయక్ గారు లేవనెత్తారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మా పరిశ్రమల శాఖకు, మునిసిపల్ శాఖకు ఒక ఆదేశాన్ని ఇచ్చారు. రెండు ప్రధానమైన ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాల నుంచి కాంట్రాక్టర్లుగా, వారు స్వయంగా వారి జీవనోపాధి కోసం ప్రయత్నం చేయడమే కాకుండా మరో పది మందికి వారు ఉపాధి కల్పించే విధంగా వారిని తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏదైతే ఉందో, దానికి అనుకూలంగా కొన్ని టెండర్ నిబంధనలను కూడా మాడిఫై చేశాం. ఉదాహరణకి హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డులో 75 జెట్టింగ్ మిషన్స్ కొన్నాం. ఎవరూ కూడా మాన్‌హోల్ లోకి దిగి, చేతులతో క్లీనప్ ఉండకూడదనే ఉద్దేశంతో, దేశంలో ఎక్కడా లేని విధంగా మినీ జెట్టింగ్ మిషన్స్ తెచ్చాం. ఆ 75 జెట్టింగ్ మిషన్స్ కొనుగోలులో భాగంగా నిబంధనలను సరళతరం చేసి పూర్తిస్థాయిలో దళిత పారిశ్రామికవేత్తలకే ఇచ్చే ఏర్పాటు చేశాం.

(బల్లలు చరచడం ద్వారా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

రేపు జిహెచ్ఎంసి లో కూడా మరో 75 జెట్టింగ్ మిషన్లు కొనబోతున్నాం. తద్వారా, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న టి-ప్రైడ్ కార్యక్రమం ద్వారా వారికి రాయితీలు ఇస్తూ, వారిని కాంట్రాక్టర్లుగా, వారు పది మందికి ఉపాధి కల్పించేవారిగా వారిని తీర్చిదిద్దే ప్రయత్నం మాకు ఎక్కడ అవకాశముంటే అక్కడ చేస్తున్నాం. ఎన్.ఏ.సి.(నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్) ద్వారా దళిత, గిరిజన కాంట్రాక్టర్లకు తర్ఫీదునిచ్చి, వారికి ప్రభుత్వ పనుల్లో ప్రాధాన్యతనిచ్చి ఆ రకంగా కూడా ముందుకు తీసుకుపోతున్నాం.

గౌరవ సభ్యులు భూపాల్ రెడ్డి గారు విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి కొన్ని విషయాలు ప్రస్తావించారు. విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన విషయంలో సుప్రీమ్ కోర్టు నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. రోడ్ల మీద ఎక్కడా కూడా విగ్రహాలు పెట్టేందుకు వీలు లేదు. కాబట్టి, వారడిగింది చట్ట సమ్మతం కాదు. కాబట్టి, అది సాధ్య పడదు అని వారికి తెలియజేస్తూ, వారు లేవనెత్తిన మిగతా అంశాలపై సమయానుకూలంగా తప్పకుండా స్పందిస్తామని తెలియజేస్తున్నాను.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీ కాలం పొడిగింపు

ప్రశ్న నెం.2882(83)

డా. ఆర్. భూపతి రెడ్డి, ఎం.ఎల్.సి:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కాల పరిమితిని పొడిగించడానికి అనుసరిస్తున్న విధానం ఏమిటి;

అ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల యాజమాన్య కమిటీల కాల పరిమితిని మరో 6 నెలలు పాటు పొడిగించిన విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, అందుకు గల కారణాలు ఏంటి;

ఈ) అవినీతికి పాల్పడ్డారనే అభియోగాలు ఉన్న కొన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీ కాలాన్ని పొడిగించిన విషయం కూడా వాస్తవమేనా;

**గౌరవనీయులు, వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):-** అ)ఎటువంటి పొడిగింపులకు అనుమతించలేదు. పిఐసి నియామకానికి మాత్రమే టిసిఎస్ చట్టం అనుమతిస్తున్నది.

ఆ)లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) లేదండీ.

**డా. ఆర్. భూపతి రెడ్డి (స్థానిక సంస్థలు – నిజామాబాద్):-** అధ్యక్షా, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో 142 కో–ఆపరేటివ్ సొసైటీలున్నాయి. ఫిబ్రవరి 8వ తారీఖున వారి టర్మ్ అయిపోయింది. జి.ఓ. నెం.12 ప్రకారం సుమారు 120 మందికి పొడిగింపు ఇచ్చారు. 20 మందికి ఇవ్వలేదు. కారణాలు కరెక్టుగా తెలీదు. వారిలో 12 మంది కోర్టుకు వెళ్ళారు.

(బెల్)

**మిస్టర్ ఛైర్మన్:-** దయచేసి, సభ్యులు ఒక విషయాన్ని గమనించాలి. మీరే చెప్తున్నారు. కోర్టులో ఉన్నటువంటి సబ్జెక్టును దయచేసి సభలో ప్రస్తావించ వద్దు. ఎవ్వరు మాట్లాడినా కూడా కోర్టుపై ప్రభావితం చేసే అవకాశముంటుంది.

**డా. ఆర్. భూపతి రెడ్డి:-** ఇప్పుడు కోర్టులో లేదు. కోర్టు ఆ జి.ఓ.ని కొట్టేసింది. మళ్ళీ రీ–అప్పాయింట్‌మెంట్ నలుగురికి ఇచ్చారు. ఇంకా కొంతమందికి ఇవ్వలేదు.

**మిస్టర్ ఛైర్మన్:-** మినిస్టరు గారూ, ఈ అంశం కోర్టులో ఉందా?

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:-** అధ్యక్షా, కొంత మంది సభ్యులు కోర్టుకు వెళ్ళారు. సదరు అంశం కోర్టులో ఉంది. కోర్టు ఆదేశాల ప్రకారం మేము చర్యలు తీసుకుంటాం.

**మిస్టర్ ఛైర్మన్:-** కోర్టులో ఉంది కాబట్టి, దాని గురించి సభలో ఎవ్వరూ ప్రస్తావించ కూడదు. దానికి సమాధానం ఉండదు.

**ప్రశ్న నెం.2808(84), సభ్యుడి కోరిక మేరకు ఈ ప్రశ్నను వాయిదా వేయడం జరిగింది. ఇప్పుడు, ప్రశ్న నెం.2667.**

## హైదరాబాదులో ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు

ప్రశ్న నెం.2667 (85)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) మేక్ ఇన్ ఇండియా పథకం క్రింద హైదరాబాద్ నగరంలో ఎలక్ట్రిక్ ఆర్టీసి బస్సు సర్వీసులను ప్రవేశపెట్టాలని నిర్ణయించడమయిందా;

ఆ)అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఈ విషయంలో టిఎస్ఆర్టిసికి కేంద్ర ప్రభుత్వం ఏదేని ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదా;

ఈ) ఎప్పటిలోగా ఎలక్ట్రిక్ బస్సులను నడపడమవుతుంది?

**గౌరవనీయులు రవాణా శాఖ మంత్రి గారు (శ్రీ పి.మహేందర్ రెడ్డి):-** అ) అవునండీ.

ఆ) ఫేమ్ ఇండియా పథకం క్రింద స్థూల వ్యయ నమూనాపై 1వ దశలో 40 ఏసి–ఎలక్ట్రిక్ బస్సులను, 2వ దశలో 60 బస్సులను నడపడం కోసం సర్వీస్ ప్రొవైడర్/ఆపరేటర్‌ను నియమించడానికి టెండర్లను కోరడమయింది. టెండరులో 5 సంస్థలు పాల్గొన్నాయి. మెసర్స్ సిద్దార్థ్ ఇన్‌ఫ్రా టెక్ అండ్ సర్వీసెస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ 'ఎల్.1' బిడ్డర్‌గా నిలిచింది. 1వ దశలో 40 బస్సులను నడపడానికి ఎల్.1 బిడ్డర్‌కి పని అప్పగింత లేఖను జారీ చేయడమయింది. 2వ దశలో 60 వాహనాలను నడిపే విషయాన్ని తరువాత నిర్ణయించడమవుతుంది.

ఇ) అవునండీ.

ఈ) 2018, సెప్టెంబరు నాటికి ప్రవేశపెట్టాలని యోచించడమయింది.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానం సంతృప్తికరంగా ఉన్నది. ప్రవేశపెడుతున్నటువంటి ఎలక్ట్రిక్ బస్సుల ఫీచర్స్ ఏమిటి? వాటి సామర్థ్యం ఎంత? ఎలక్ట్రిక్ బస్సులను ఒకసారి ఛార్జింగ్ చేస్తే, ఎన్ని గంటల వరకు ఉంటుంది? ఎన్ని కిలోమీటర్లు ప్రయాణిస్తుంది? ఎలక్ట్రిక్ బస్సులు మనకి వయబుల్‌గా ఉంటాయా? వాటి వేగం ఎంత? మామూలు బస్సుల వేగానికి, ఈ బస్సుల వేగానికి తేడా ఏమైనా ఉందా? అనే వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను.

**శ్రీ పి.మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, దేశంలోని 11 నగరాలలో ఈ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టారు. దానిలో మన హైదరాబాద్ నగరం కూడా ఉన్నది. ఒకసారి ఛార్జ్ చేస్తే 4 గంటల పాటు 250 కి.మీ.ల వరకు ప్రయాణిస్తుంది. 60 కి.మీ. వేగం ఉంటుంది. దీన్ని దేశంలోని 11 నగారాలకు ఇస్తే, దానిలో మన హైదరాబాద్ నగరం కూడా ఉండడం చాలా సంతోషకరమైన విషయం. ప్రతి బస్సులో 35 శాతం స్వదేశీ

పరికరాలుంటే, బస్సు ఖరీదుపై 60 శాతం లేదా రూ.1.00 కోటి సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ప్రతి బస్సులో 15 శాతం స్వదేశీ పరికరాలుంటే, ఖర్చుపై 60 శాతం లేదా 80 లక్షలు ఏది తక్కువైతే అది రావడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పొల్యూషన్ తగ్గించే క్రమంలో, దేశంలో ఎంపికైన 11 నగరాలలో హైదరాబాదు కూడా ఉండడం చాలా చెప్పుకోదగిన విషయం.

## ఆప్టిక్ ఫైబర్ కేబుళ్ళను వేయుట

ప్రశ్న నెం.2791 (86)

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సిః- గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రమంతటా ఆప్టిక్ ఫైబర్ కేబుళ్ళను వేయాలని సబబైన ధరలతో ప్రజలకు ఇంటర్‌నెట్ అండ్ కేబుల్ టెలివిజన్ సర్వీసులను సమకూర్చాలని ఉద్దేశించడమయిందా;

ఆ) ఈ విషయంలో గూగుల్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి;

ఈ) ఎప్పటిలోగా దీనిని అమలు చేయడమవుతుంది?

**గౌరవనీయులు సమాచార సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు)ః-** అ) అవునండీ. ఇళ్ళతో పాటుగా రాష్ట్రమంతటా ఆప్టిక్ ఫైబర్ కేబుళ్ళను వేయాలని ఉద్దేశించడమయింది. వివిధ ఐఎస్‌పిల పోటీ వాతావరణంతో ఇంటర్నెట్ సర్వీసును సామాన్య ప్రజలకు లభ్యంగా ఉంచడమవుతుంది. దీనిని చాలా సబబైన ధరతో సమాకూర్చడమవుతుంది. ప్రస్తుతం ప్రభుత్వం నుండి ప్రభుత్వానికి, ప్రభుత్వం నుండి పౌరులకు సర్వీసులను సమకూర్చాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

ఆ) లేదండీ.

ఇ) వర్తించదు.

ఈ) వర్తించదు.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావుః-** అధ్యక్షా, ఇటీవల మనం చూస్తున్నాం. మన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా కె. తారక రామారావు గారి నాయకత్వంలో ఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చాలా వేగంగా ముందుకు పోతోంది. ప్రస్తుతం టి-ఫైబర్, టి-వర్క్, టి-క్లౌడ్ గానీ, ఇవన్నీ కూడా ఈ రోజు కన్వెన్షనల్ నెట్‌వర్క్‌గా మన దగ్గరున్నాయి. వీటికి డేటా స్టోరేజ్, డేటా ట్రాన్స్‌ఫర్ వంటి కామన్ ఫంక్షనింగ్ ఉంటుంది. కానీ, ఈ ఆప్టిక్‌కి వచ్చే సరికి, దీని వల్ల వచ్చే లాభాలేమిటి? ఇప్పుడున్న దానికీ, దీనికీ వ్యత్యాసమేమిటి? ఎందుకంటే, ఆప్టిక్ కనెక్షన్‌లకు వైఫై కనెక్షన్ ఉండదంటున్నారు, బ్రాడ్‌బ్యాండ్ ఉండదంటున్నారు, వైర్ ఉండదంటున్నారు, మరి ఇది ఏ టెక్నాలజీనో, ఏమో! మొదటిసారిగా ఈ టెక్నాలజీని వింటున్నాం. ఈ టెక్నాలజీ మన హైదరాబాదుకు వస్తే అంతకంటే అదృష్టం ఉండదు. దీని గురించి చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా ఇచ్చేటువంటి ఇంటర్నెట్‌కు టైమ్ లిమిట్ ఏమైనా ఉందా? దాని స్పీడు ఎంత ఉంటుంది? ఎంత జిబి వరకు ఒక కామన్ మ్యాన్ వాడుకోవచ్చు? దానిలో సైట్ రిస్ట్రిక్షన్ ఉందా? ఎందుకంటే, పోర్న్ సైట్స్ ఉంటాయి. పిల్లలు ఆ సైట్స్‌ను చూసి వాళ్ళ జీవితాలను పాడు చేసుకుంటున్న తరుణంలో, కేవలం ఎడ్యుకేషన్ కోసమే, ఇన్ఫర్మేషన్ కోసమే అన్నట్లుగా ఏదైనా రిస్ట్రిక్షన్స్ పెట్టుకునే అవకాశముందా? ఈ మధ్య కాలంలో కొంతమంది పిల్లలు ఏవేవో సైట్‌లకు వెళ్ళి, రాత్రిళ్ళంతా వాటిలోనే ఉంటూ, వాళ్ళ జీవితాలను పాడుచేసుకుంటున్నారు.

ఆధార్ కార్డులు బ్యాంకులకు లింకప్ అయ్యాయి కాబట్టి, రాబోయే రోజుల్లో ప్రతి ఇంట్లో బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్స్ నెట్‌వర్కింగ్ ద్వారా చోటుచేసుకుంటాయి. కానీ, ఈమధ్య సైబర్ క్రైమ్స్ కూడా ఎక్కువ అవుతున్నాయి. ప్రస్తుతం ప్రతి చిన్న చిన్న గ్రామాలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తామంటున్నారు. బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించే విషయమై ఫైబర్ ఆప్టిక్ సిస్టమ్ ద్వారా ఎంత వరకు సెక్యూరిటీ లభిస్తుందో తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు ః** అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ టి-ఫైబర్ అనే ప్రయోగం, భారతదేశానికే ఆదర్శం కాబోతోంది. ఎందుకంటే, గౌరవ ముఖ్యమంత్రి గారి సారధ్యంలో మనం ఇంటింటికీ త్రాగునీరు అందించే ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి, రాష్ట్ర వ్యాప్తంగా ఉండే కోటి కుటుంబాలకు, కోటి ఇళ్ళకు మంచి నీళ్ళను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించాం. పట్టణ ప్రాంతాలు, పల్లె ప్రాంతాలన్నింటికీ సంబంధించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. గతంలో నేను పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మంత్రిగా ఉన్నప్పుడు, ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగింది.

ఆ క్రమంలో మేము మా ఇంజనీర్లతో కలిసి ఆలోచించిందేమంటే, రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాలు, పల్లె

ప్రాంతాలకు కలిపి కొత్తగా సుమారు 1,50,000 కిలో మీటర్లు కొత్త పైపు లైను వేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 1,50,000 కిలో మీటర్ల మార్గాన్ని త్రవ్వాలంటే, సహజంగానే మన దేశంలో ఒక ఇబ్బంది ఉంటుంది. ఒక డిపార్ట్‌మెంట్ త్రవ్వుతుంది, పూడ్చేస్తుంది. తెల్లారే మరొక డిపార్ట్‌మెంట్ త్రవ్వడం మొదలు పెడుతుంది. ఇలాంటి ఇబ్బందులు లేకుండా, ఒకేసారి పెద్ద మొత్తంలో త్రవ్వకాలు జరుపుతున్నప్పుడు అందులో వాటర్ పైప్ లైన్ తోపాటు ఇంకా ఏమేమి కంబైన్‌డ చేయవచ్చు, ప్రభుత్వానికి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏమేమి చేయవచ్చనే ఒక ఆలోచన చేసినప్పుడు, కమ్యూనికేషన్ కేబుల్ గురించి మేము ప్రాథమికంగా అనుకోవడం జరిగింది. ఇంటింటికీ ఇంటర్నెట్ ఇచ్చే కార్యక్రమం, 1,50,000 కిలో మీటర్ల వాటర్ పైప్ లైన్‌తో భాగంగా అదే గుంతలో, అదే ట్రెంచ్‌లో ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌ని వేయాలని ఒక నిర్ణయాన్ని తీసుకున్నాం. ఇది భారత దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ విధంగా చేయలేదు. నేను అమెరికాలో 8 సంవత్సరాల పాటు ఉన్నాను. అక్కడ కూడా 50 పైచిలుకు రాష్ట్రాలున్నాయి. ఏ రాష్ట్రంలో కూడా ఇక్కడి మాదిరిగా ప్రతి ఇంటికీ బ్రాండ్‌బ్యాండ్ కనెక్షన్ లేదు.

(బల్లలు చరచడం ద్వారా గౌరవ సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తంచేశారు)

ఈ ప్రాజెక్టు ఈ సంవత్సరాంతానికి అయిపోయిన తరువాత, బహుశా, ప్రపంచంలోనే మనది ఏకైక completely cable covered ప్రాంతం అవుతుంది. దీనివల్ల కోటి కుటుంబాలకి ఇంటింటికీ మనం 15 ఎంబిపిఎస్ స్పీడుతో బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఇవ్వచ్చు. ఇచ్చిన తరువాత చాలా రకాల లాభాలుంటాయి. ఉదాహరణకి గౌరవ ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖామాత్యులు శ్రీ కడియం శ్రీహరి గారి నేతృత్వంలో వారి ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 3000 పైచిలుకు పాఠశాలల్లో టిఎస్-క్లాస్ పేరిట డిజిటల్ శిక్షణా తరగతులను ప్రారంభించాం. ప్రస్తుతం శాటిలైట్ పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, ప్రస్తుతం డా.అంబేద్కర్ యూనివర్శిటీ నుంచి టి-శాట్ ద్వారా ప్రసారాలు చేస్తున్నాం. ఈరోజు సామాన్య ప్రజలు, సామాన్య మధ్య తరగతి ప్రజలకు వారి పిల్లలకు విద్యా ఖర్చులు, ఆరోగ్య ఖర్చుల విషయాలలోనే అత్యంత ఎక్కువ ఖర్చవుతోంది. పిల్లలను ఎంసెట్ చదివించాలని, ఐఐటికి పంపించాలని, వారు బాగా చదువుకోవాలని, మనకంటే ఉన్నతంగా ఎదగాలని ఏ తల్లిదండ్రులకైనా ఆకాంక్ష ఉంటుంది. మరి, దీనివల్ల లాభమేమంటే, ఒకసారి బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ ఇంటింటికీ వచ్చిన తరువాత, భవిష్యత్తులో టెక్నాలజీ ఎంత కొత్త పుంతలు తొక్కుతోందంటే, ఈ మధ్యన కొన్ని ప్రైవేటు సంస్థలని కూడా మనం చూస్తూ ఉన్నాం. ఇంటికి ఒకటే ప్యాకేజిలో ఇంటి ఫోన్, ఇంటిలో ఉన్న కేబుల్ టివి, దానితోపాటు ఇంటర్నెట్ సౌకర్యాలను అనుసంధానం చేసి ఒక్కటే కనెక్షన్ క్రింద ఇంటికి ఇచ్చే ఆస్కారం కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానం వలన వస్తుంది.

మన దేశంలో ఇంట్లోని పరిస్థితి మనకు తెలుసు. ఇంట్లో ఏమున్నా, లేకున్నా ఒక కలర్ టివి మాత్రం ఖచ్చితంగా ఉంటుంది. వాళ్లు బి.పి.ఎల్. లేదా ఏ.పి.ఎల్. అనేది లేదు. దారిద్ర్యరేఖకు దిగువనుండే వాళ్ళయినా, వాళ్ళకి పక్కా ఇల్లు లేకపోయినా, పక్కాగా టెలివిజన్ మాత్రం ఉంటుంది. ఎందుకంటే, it became a big source of entertainment. మా ఉద్దేశ్యమేమంటే, ఈరోజు టి.వి.ల ద్వారా ఆహ్లాదాన్ని పొందుతున్న సామాన్య ప్రజలు, ఆ టి.వి.ల ద్వారా వారి పిల్లలకు విజ్ఞానాన్ని, అద్భుతమైన ఐఐటి లెక్చరర్స్‌ని, ఐఐటి ప్రొఫెసర్స్‌ని, ఐఐటి టీచింగ్, ఎంసెట్ టీచింగ్ మెటీరియల్ వంటి వాటిని నేరుగా వారి ఇళ్ళకే ప్రసారం చేయడం ద్వారా వారి మీద పడే విద్యా ఖర్చును తగ్గించాలి. చాలా తక్కువ ఖర్చుతో, చాలా చవకగా దీన్ని అందించాలనే ప్రయత్నం చేస్తున్నాం. ఇంకా ధరలు ఖరారు కాలేదు.

వైద్య రంగం. టెలీమెడిసన్ కూడా ఈరోజు కొత్త పుంతలు త్రొక్కుతోంది. ఎక్కడో అమెరికాలో ఉండే డాక్టరు భారత దేశంలోని ఎక్కడో కుగ్రామంలో ఉండే వారికి వైద్యం అందించే విధంగా పరిస్థితులు రాబోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతానికి 8,700 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అవి కూడా తొందరలో పెరగబోతున్నాయి. గౌరవ పంచాయతీ రాజ్ మంత్రి గారు ఆ బిల్లును సభలో ప్రవేశ పెట్టినప్పుడు ఆ విషయాలను చెబుతారు. మొత్తానికి మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా, ప్రతి గ్రామానికీ, ప్రతి ఇంటికీ 15 ఎంబిపిఎస్ స్పీడుతో ఇంటర్నెట్ అందిస్తాం. అదే విధంగా ప్రతీ గ్రామంలో కూడా ఈరోజు మనకు స్కూళ్ళున్నాయి, అంగన్‌వాడీలున్నాయి, ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్లున్నాయి, గ్రామ పంచాయతీ కార్యాలయాలున్నాయి, ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. అటువంటి వ్యవస్థలన్నింటికీ 1 జిబిపిఎస్ స్పీడుతో ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. తద్వారా ఆ పిహెచ్‌సికి హైదరాబాదులో ఉండే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అనుసంధానం చేసి, టెలిమెడిసిన్ అందజేయవచ్చు.

పౌర సేవలు. ఒక గ్రామంలో ఉండే వ్యక్తి, మండలానికో, తహశీల్దారు గారి కార్యాలయానికో లేదా రెవిన్యూ డివిజనల్

అధికారి కార్యాలయానికో వెళ్ళి పలు సేవలను పొందాల్సి వస్తోంది. అలా కాకుండా, ఇంట్లోంచే నేరుగా ప్రభుత్వంతో సంప్రదించే విధంగా, ఇంట్లోంచే నేరుగా ప్రభుత్వ సేవలు వినియోగించుకునే విధంగా, బిల్స్ పే చేయడమే కాదు, క్యాస్ట్ సర్టిఫికేట్స్, కమ్యూనిటీ సర్టిఫికేట్స్ వంటి వాటన్నింటినీ కూడా కనీస ఖర్చుతో పొందే విధంగా గవర్నమెంట్ సిటిజన్ సర్వీసెస్‌ను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నాం. వీటికి అదనంగా భవిష్యత్తులో, టెక్నాలజీ ఎంత కొత్తగా ముందుకు పోతోందంటే, every dumb television set today can be converted into smart personal computer. ఈ రకంగా టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా మనం అద్భుతాలను చేయవచ్చు.

నేను గౌరవ ఛైర్మన్ గారికి ఒక విజ్ఞప్తిని చేయదలచుకున్నాను. మొన్ననే 'వరల్డ్ కాంగ్రెస్ ఐటి' మన హైదరాబాదులో జరిగింది. ఆ సందర్భంగా కేంద్ర ఐటి శాఖామంత్రి రవి శంకర్ ప్రసాద్ గారు హాజరయ్యారు. హైదరాబాదుకు చాలా సమీపంలో ఉన్నటువంటి మహేశ్వరం మండలంలోని 4 గ్రామాలలో టి-ఫైబర్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తరువాత ఫలితాలు ఏ విధంగా ఉండబోతాయని చూపేందుకు, రూ.13.00కోట్లను ప్రైవేటు వ్యక్తుల నుంచి సమీకరించి 'టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ నెట్‌వర్క్'ను ఏర్పాటు చేశాం. ఇందులో ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. తమరు ఒక్క పూట ఎప్పుడైనా సమయమిస్తే, తమరిని తమతోపాటు గౌరవ కౌన్సిల్ సభ్యులను కూడా ఆ నాలుగు గ్రామాలకు తీసుకువెళ్తాం. ఆ విధంగా, తమరి ద్వారా ప్రజలకు టి-ఫైబర్ టెక్నాలజీ వల్ల కలిగే లాభాల విషయమై ఒక సందేశాన్ని ఇచ్చిన వాళ్ళమవుతాం.

అధ్యక్షా, ఈ సభ ద్వారా ముఖ్యంగా కేబుల్ ఆపరేటర్లకు, ఎమ్.ఎస్.ఓ.లకు ఒక విషయాన్ని మనవి చేయదలచుకున్నాను. ఈ టి-ఫైబర్‌ను వారికి పోటీగా మేము తేవడం లేదు. వారితో కలిసి పనిచేస్తాం. వారికి ఇంకా సహకరిస్తాం. వారితో కలిసి ముందుకు పోతాం తప్ప, వారి ఉపాధి పోవడం గానీ, వారికి ఏ విధమైన నష్ట కలగడం గానీ ఈ కార్యక్రమంలో జరగదు. వారికి లాభం జరుగుతుంది తప్ప, వారికి నష్టం కలుగదు. వారితో కలిసి పనిచేస్తాం.

అధ్యక్షా, ఈ ప్రాజెక్టును డిసెంబరు 2018 కల్లా పూర్తి చేయాలని ఒక లక్ష్యం పెట్టుకున్నాం. మొత్తం రు.5,050.00 కోట్లు ఈ ప్రాజెక్టుకు ఖర్చు కాబోతోంది. కాకపోతే, ఒకసారి తవ్విన చోట మళ్ళీ పైప్‌లైన్ కోసం త్రవ్వాల్సిన అవసరం లేకుండా పోవడం ద్వారా రూ.1225.00 కోట్లను ఆదా చేసుకోగలిగాం. అలాగే, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారత్ నెట్ అనే కార్యక్రమాన్ని కూడా ఈ టి-ఫైబర్ కార్యక్రమంతో జోడించాం. తద్వారా ఈ కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయి.

ప్రస్తుతం, నాలుగు గ్రామాలు, మహేశ్వరం, మాన్సాన్‌పల్లి, తుమ్మలూరు, సిరిగిరి పురం గ్రామాలలో రూ.13.00 కోట్ల రూపాయలతో ఒక డెమాన్‌స్ట్రేషన్ నెట్‌వర్క్‌ని కూడా ఏర్పాటు చేసి, తద్వారా ప్రజలకు మెడిసన్‌లో, హెల్త్‌లో, ఎడ్యుకేషన్‌లో, గవర్నెన్స్‌లో కూడా కలిగే లాభాలను కూడా డెమాన్‌స్ట్రేట్ చేస్తున్నాం.

అధ్యక్షా, దేశ వ్యాప్తంగా ఉన్న చట్టాల ప్రకారం 'సైబర్ లా' విషయంలో చాలా స్పష్టత ఉంది. ఈరోజు మనం కేబుల్ వేసినా, వేయకపోయినా, ఇంటర్నెట్‌ను మనం ఇచ్చినా, ఇవ్వకపోయినా కొన్ని ప్రైవేటు సంస్థలు ఇంటర్నెట్‌ను ప్రొవైడ్ చేస్తున్నాయి. ఛైల్డ్ పోర్నోగ్రఫీ విషయంలో చాలా కఠినమైన నియమాలున్నాయి. భారత టెలిగ్రాఫ్ చట్టం కూడా ఉంది. కాబట్టి, దాని ప్రకారం, సంవత్సరం - సంవత్సరంన్నర క్రిందనే నిర్ణయాలు కూడా తీసుకున్నాము. వాటి విషయంలో రెస్ట్రిక్షన్స్ కూడా పెట్టాం. కానీ, ఈ సైబర్ ఏరియా ఎలాంటిదంటే, మనం ఎన్ని చట్టాలను తీసుకువచ్చినా, వాళ్ళు వాటిని బీట్ చేసేందుకు మరిన్ని మార్గాలను వెతుకుతూ ఉంటారు.

10.40 ఉ.

కాబట్టి, అది నిరంతర ప్రయాస. మనం కేవలం కొన్ని రెస్ట్రిక్షన్స్ పెట్టడం వల్ల సమస్యలన్నీ పోతాయని చెప్పలేము. But at the same time, చాలా రకాల కొత్త మార్గాలు, కొత్త ఆలోచనలు కూడా ఉన్నాయి. వాటి కోసం కొన్ని ఫైర్ వాల్స్ పెట్టడం. ముఖ్యంగా ప్రభుత్వ డేటాని భద్రంగా ఉంచడానికి కొన్ని ఫైర్ వాల్స్ పెట్టడం, అత్యున్నతమైన inscription standards తీసుకురావడం వంటివి చేయవచ్చు. ప్రభుత్వ డేటాకు సంబంధించి చేస్తున్నాము. ప్రైవేటు వాళ్ల యూసేజ్‌కి సంబంధించి మాత్రం కొన్ని రెస్ట్రిక్షన్స్ ఉంటాయి. కానీ, వాటి విషయంలో ప్రైవసీ కూడా చూసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి, మనం జాగ్రత్తగా ముందుకు పోవాల్సి ఉంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## DRINKING WATER SUPPLY IN G.H.M.C. LIMITS

LCQ.No.2842 (87)

Sri Syed Aminul Hasan Jafri, MLC:- Will the Minister for Information Technology, Municipal Administration & Urban Development be pleased to state:-

(a) whether it is a fact that there is an alarming situation about drinking water supply in Greater Hyderabad Limits;

(b) whether it is also a fact that the present drawal and supply of Water is not in commensurate with the demand;

(c) the number of Water Storage Reservoirs in Greater Hyderabad Municipal Corporation Area and their capacity;

(d) the number of new Service Reservoirs proposed to be constructed;

(e) the action taken to augment Water supply in Greater Hyderabad Limits?

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (SRI K. TARAKA RAMA RAO):-** a) No, Sir.

(b) No, Sir.

(c) 236 number of reservoirs available in GHMC area with total capacity of 537.24 ML.

(d) 56 numbers new service reservoirs are proposed in peripheral project of GHMC area. So far 44 are completed and the balance 12 are in finishing stages.

(e) To create the required infrastructure in Greater Hyderabad, the water supply improvement projects are taken up to built new storage reservoirs, laying of feeder mains, outlet and distribution network in the core city and peripheral circles. In the core city, 7 reservoirs of total 31.60 ML capacity are constructed since 2014. And in peripheral circles 56 reservoirs of 279 ML capacity are taken up which are nearing completion.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب میں یہ پوچھنا چاہتا ہوں کہ موجودہ طلب کیا ہے اور موجودہ سپلائی کیا ہے؟ source wise present supply کیا ہے؟ جو کرشنا کا پانی آ رہا ہے ناگرجنا ساگر میں پانی کم ہو چکا ہے 'MGDL level کم ہو گیا ہے۔ پہلے سال حیدرآباد کو سنگور سے پانی بند کر دیا گیا تھا۔ سنگور پراجیکٹ سے پانی کی سپلائی بند کر دی گئی تھی۔ اب میں یہ پوچھنا چاہتا ہوں کہ کرشنا، گوداوری، سنگور، منجرا، عثمان ساگر اور حمایت ساگر سے کتنا پانی آ رہا ہے؟ source wise present supply کیا ہے؟ peak summer میں کرشنا اور گوداوری سے پانی آ رہا ہے اس میں کچھ کمی ہو سکتی ہے تو اس مسئلہ کو کس طرح سے حل کیا جائے گا؟ صاحب اور ایک چیز یہ ہے کہ service reservoir کا network ہے GHMC علاقہ میں اور core city میں اس کی storage capacity کم ہونے کی وجہ سے بعض جگہوں پر کچھ ایسا ہو رہا ہے کہ کرشنا سے پانی pump ہوتا ہے اس کو reservoir کے ذریعہ online pumping کر رہے ہیں، اس کی storage capacity نہیں ہے۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ کیا core city میں storage capacity بڑھانے کے plans ہیں۔ جو گوداوری سے 30 TMC پانی لانے کا plan ہے۔ 30 TMC میں سے Phase-I میں 10 TMC تو آ گیا ہے۔ دوسرے Phase-II میں 20 TMC لانا ہے، جو آپ کالیشورم سے لانا چاہتے ہیں، اس میں کیشواپورم کی بات نہیں چل رہی ہے reservoir کا جو وعدہ کئے تھے چوٹ اپل کے تعلق سے اس کی بات نہیں ہو رہی ہے۔ اگر آپ اس کی صراحت کریں تو بہتر رہے گا۔ شکریہ

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు:–** అధ్యక్షా, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ వారు దాదాపు సుమారు కోటిమంది జనాభాకు నీటి సరఫరా చేస్తున్నారు. కానీ, బోర్డు ఈరోజు ఫైనాన్షియల్ క్రైసిస్‌లో ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రతి వారికి త్రాగడానికి మనం నీరు ఇస్తుంది. వారు నెలకు సుమారు రూ.70కోట్ల విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. పాత నల్లా బిల్లుల బకాయిలను మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో ప్రభుత్వం వాగ్దానం చేయడం జరిగింది. దానివల్ల రూ.340కోట్లు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ డిపార్ట్‌మెంట్‌కి నష్టం జరిగింది. విద్యుత్ శాఖ వారు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ డిపార్ట్‌మెంట్ విద్యుత్ బిల్లులను కమర్షియల్‌గా వసూలు చేస్తున్నారు. నీటిని అందించడమనేది ఎస్సెన్షియల్ సర్వీస్, ప్రజలకు ఉపయోగపడేది. కాబట్టి, కమర్షియల్ కాకుండా విద్యుత్ బిల్లుల్లో రాయితీలు కల్పించే అవకాశం ఉందా అనేది పరిశీలించాలని కోరుతున్నాను. కొన్ని కన్సెషన్స్ ఢిల్లీలో గానీ, బెంగుళూరు గానీ ఇస్తున్నారు. మన మెట్రో వాటర్ వర్క్స్‌లో అధికారులు బాగున్నారు. కొద్దిగా ఆర్థికంగా సహాయం అందిస్తే బాగుంటుంది. ఈ విద్యుత్ బిల్లులనేది ఒక భారంగా తయారయ్యాయి. కాబట్టి, కమర్షియల్ నుండి ఏదైనా కన్సెషన్ స్లాబ్‌లోకి తీసుకువచ్చే ఆలోచన చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజక వర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):–** అధ్యక్షా, మల్కాజ్‌గిరిలో నీటికి సంబంధించిన ఒక ప్రాజెక్టు చేస్తున్నారు. బ్యాంకుల నుండి కోట్లాది రూపాయలను ఋణాలుగా తీసుకువచ్చి దానిని నిర్మిస్తున్నారు. మల్కాజ్‌గిరి ప్రాంతం చాలా నీటి కొరత ఉండేటటువంటి ప్రాంతం. అది పూర్తయితే తొందరలో నీటి కొరత తీరే అవకాశం ఉంది. కాబట్టి, దానిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, హైదరాబాద్‌కు సంబంధించి నీటి సరఫరా అంశం చాలా ముఖ్యమైనది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మన ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయాల్లో ఒకటి హైదరాబాద్ ప్రజలకు మంచి మెరుగైన మంచినీటి సరఫరా చేయగలగడం. దానికి ప్రధాన కారణం గౌరవ ముఖ్యమంత్రి గారి సారథ్యంలో గోదావరి నుండి హైదరాబాద్ నగరంలో నీళ్లు అందించడమే. అందులో ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన చొరవ చూపి అటు డిఫెన్స్‌తో, రైల్వేస్‌తో ఎప్పటికప్పుడు సంప్రదించి, పర్యవేక్షించి

ప్రాజెక్టును ప్రత్యేకంగా చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా హైదరాబాద్‌లో నీటి సరఫరా చేయగలుగుతున్నాము.

అందులో కృష్ణా నది నుండి 268ఎంజిడిలు, గోదావరి నుండి 132ఎంజిడిలు, మంజీరా, సింగూరు నుండి 48ఎంజిడీలు తీసుకువస్తున్నాము. మొత్తంగా 448ఎంజిడిలకు ప్రస్తుతం మనం ఏర్పాట్లు చేసుకున్నాం. ప్రస్తుతం హైదరాబాద్‌లో 378ఎంజిడిల డొమెస్టిక్ డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రస్తుతం 350ఎంజిడిలు సరఫరా చేస్తున్నాము. నాగర్జున సాగర్‌లో 500 ఫీట్ల దగ్గర draw down level నుండి అదనంగా ఇంకో 12ఎంజిడిలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నాము. ఇంకొక 50ఎంజిడిలు గోదావరి నుండి అడిషనల్‌గా పంప్ చేసుకునే అవకాశం ఉంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ గారు చెప్పింది కరెక్ట్. ఒకవైపు 165కిలో మీటర్ల దూరం నుంచి, ఇంకోవైపు 200 కిలోమీటర్ల దూరం నుండి నీళ్లను తీసుకువస్తున్నప్పుడు సహజంగానే విద్యుత్ ఖర్చు ఉంటుంది. విద్యుత్ ఖర్చు నెలకు రూ.60కోట్ల నుండి రూ.65కోట్ల వరకు ఉన్నమాట వాస్తవం. పంపింగ్ ఎంత చేస్తామో దానిని బట్టి విద్యుత్ ఖర్చు కూడా కొంత అటూ, ఇటుగా మారుతుంటాయి. ప్రస్తుతం మనం యూనిట్‌కి రూ.5.60పైసలుగా విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నాము. దీనివల్ల నెలకు రూ.60 నుండి రూ.65కోట్ల భారం పడుతున్న మాట వాస్తవం. బోర్డు లాస్‌లో ఉన్న మాట కూడా వాస్తవం. దీనికి ప్రధాన కారణం కేవలం విద్యుత్ ఖర్చు ఒక్కటే కాదు. మన హైదరాబాద్ వాటర్ సప్లైలో 40 ఎన్‌ఆర్‌డబ్ల్యూ (నాన్ రెవెన్యూ వాటర్) అంటే మనం 100లీటర్ల నీటిని సరఫరా చేస్తే మనకు వచ్చేది 60 లీటర్ల డబ్బులే. మిగతా 40 లీటర్లలో కొంత ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఉంటాయి. కొన్ని బిల్లులు చెల్లించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. కొన్ని చోట్ల నీటి వాడకం సరిగా జరగడం లేదు. ఇవన్నీ కూడా ఉన్నాయి.

సౌత్ ఆఫ్రికాలోని కేప్‌టౌనులో మొత్తం నీళ్లు లేని పరిస్థితిని మనం గమనించడం జరిగింది. బెంగుళూరు నగరం కూడా అటువైపే పోతోందని, ప్రమాద గంటికల్లో ఉందనే మాట వింటున్నాము. కాబట్టి, హైదరాబాద్‌కు అట్లాంటి పరిస్థితి ఎప్పటికీ తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో చాలా వ్యూహాత్మకంగా, చాలా ముందు చూపుతో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రణాళికలు రూపొందించాలని మాకు ఆదేశాలివ్వడం జరిగింది.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కృష్ణా, గోదావరి, సింగూరు, గండిపేట, మంజీరా అని అన్నారు. వాటర్ సోర్సెస్ ఎన్నైనా ఉండవచ్చు, కానీ అల్టిమేట్‌గా ప్రజలకు నీరు కావాలి. నాకు మంచినీళ్లు వచ్చాయా, లేదా అని మాత్రమే చూస్తారు తప్ప, అవి ఎక్కడి నుండి వచ్చాయనేది ప్రజలకు అనవసరం. ఎక్కడి నుండి వచ్చాయి, ఏ సిస్టం నుండి వచ్చాయనేది వారికి అనవసరం. కాబట్టి, అల్టిమేట్‌గా మేము ఏమి ఆలోచిస్తున్నామంటే, అవుటర్ రింగురోడ్డు చుట్టూ ఒక రింగుమెయిన్ వేద్దామని అనుకున్నాం. రింగ్‌మెయిన్ వేయడం వల్ల కృష్ణానుండి, గోదావరి నుండి వచ్చే నీళ్లను కలగలిపి, ఒక inter-connectivity grid మాదిరిగా తయారు చేసి హైదరాబాద్‌లో ఉండే 21లక్షల కుటుంబాలకి ఇంటింటికి 150లీటర్ల నీటిని సరఫరా చేస్తామని ఏదైతే మాట ఇచ్చామో దానికి అనుగుణంగా మా కార్యాచరణ రూపొందించుకున్నాం. మొదటి 26, 27కిలోమీటర్ల పనుల్లో భాగంగా రింగ్‌మెయిన్ పనులు ప్రారంభమయ్యాయి. మిగతా 12కిలోమీటర్ల పని కూడా పూర్తి చేస్తాం. చేసి తదనుగుణంగా inter-connected Krishna, Godavari and Manjeera. ఇవన్నీ సిస్టమ్స్‌తో కలగలిపి ఒక inter-connected సిస్టాన్ని తయారు చేసి శాశ్వతంగా ఎప్పటికీ ఇబ్బంది లేకుండా ఆ కార్యక్రమాన్ని చేస్తాము.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంత ముందు చూపుతో ఆలోచన చేశారంటే, కృష్ణా బేసిన్‌లో వర్షాలు లేకపోతే అక్కడా నీళ్లు లేకుండా ఉండవచ్చు, అదేరకంగా గోదావరిలో అప్పుడప్పుడు ఆ పరిస్థితి రావచ్చు. ఒక్కొక్కప్పుడూ ఈ రెండు చోట్ల కూడా నీళ్లు లేని పరిస్థితి రావచ్చనే ఆలోచనతో గౌరవ సభ్యులు జాఫ్రీ గారు ప్రస్తావించినట్లు శామీర్‌పేట మండలంలోని కేశవాపురం అనే ప్రాంతంలో ఉత్తరం వైపు 10టిఎంసిల సామర్థ్యంలో ఒక డెడికేటెడ్ డ్రింకింగ్ వాటర్ రిజర్వాయర్‌ను, దక్షిణం వైపు చౌటుప్పల్ దగ్గర రాచకొండ ప్రాంతంలో ఇంకొక రిజర్వాయర్ కూడా ఏర్పాటు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము, దానిని వచ్చే ఫేస్‌లో తీసుకుంటాం. ఎందుకంటే,

آنے کے حساب سے روٹی بیلنا پڑھیگا۔ پیسے جتنے ہیں انکے حساب سے چلنا پڑتا ہے۔ اس لئے Phase-I میں کیشو اپورم کو لے لیا گیا ہے۔ 10 TMC کا tender بھی ہو گیا کام شروع کرنا ہے۔ ایک زمین کا چھوٹا مسئلہ چل رہا ہے اس کو بھی حل کرنے کی کوشش کر رہے ہیں اس کے بعد چوٹ اپل کے راچ کنڈا کے پاس propose ہوا reservoir کیا گیا۔

ఒకటి గోదావరి బేసిన్ నీటితో, మరొకటి కృష్ణా బేసిన్ నీటితో డెడికేటెడ్ డ్రింకింగ్ వాటర్ రిజర్వాయర్స్ హైదరాబాద్‌కు ఉన్నట్లయితే, అప్పుడప్పుడు సంవత్సరం, రెండు సంవత్సరాల పాటు అటు కృష్ణాలో గానీ, ఇటు గోదావరిలో గానీ అనుకోకుండా ఎప్పుడైనా కరువు వచ్చినా హైదరాబాద్‌కు మాత్రం మంచినీటి కొరత లేకుండా చేసే దానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నాము. గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ గారు మాట్లాడుతూ, బెంగుళూరులో, ఢిల్లీలో ఇస్తున్నట్లుగా ప్రిఫరెన్షియల్ టారిఫ్ ఇస్తే బాగుంటుంది కదా అని మాట్లాడడం జరిగింది. ఇప్పటికే ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్‌తో మాట్లాడడం జరిగింది. కానీ, మీకు తెలుసు ఎవరికైనా ఏదైనా సబ్సిడీ ఇస్తే ఆ భారం మళ్లీ ప్రభుత్వం మోయాల్సి ఉంటుందని. బోర్డు కట్టినా, మనం కట్టినా అల్టిమేట్‌గా ప్రభుత్వమే చెల్లించాల్సి వస్తుంది. బోర్డు చేస్తున్న ప్రాజెక్టులకు దన్నుగా ప్రభుత్వం నిలబడుతోంది. 2017-18లో రూ.1400కోట్ల పైచిలుకు సపోర్టు ప్రభుత్వం నుండి బోర్డుకు ఇవ్వడం జరిగింది. తద్వారా అన్ని వేల కోట్ల రూపాయలతో హడ్కో ప్రాజెక్టు గానీ, మల్కాజ్‌గిరిలో వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్ట్‌ల నిర్మాణం చేయగలుగుతోంది. గౌరవ సభ్యులు శ్రీ ఎన్.రామచంద్ర రావు గారు ప్రస్తావించిన మల్కాజ్‌గిరి ప్రాజెక్ట్ ఇప్పటికే పూర్తి కావాల్సి వచ్చింది. దాని క్రింద 30, 40వేల కనెక్షన్స్ ఇచ్చాం. ఇంకా ఎక్కడైనా చేయాల్సి ఉంటే అక్కడ కూడా చేస్తాం. అదనంగా రిజర్వాయర్లు ఏమైనా నిర్మించాల్సి ఉంటే వాటిని కూడా తీసుకుంటాం.

గతంలో 14, 15 రోజులకోసారి నీళ్లు వచ్చేది. కుత్బుల్లాపూర్, మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో ఈరోజు, రోజు విడిచి రోజు నీటి సరఫరా చేస్తున్నాం. భవిష్యత్తులో ప్రతిరోజు కూడా నీటి సరఫరా చేసే దిశగా, స్వయం సమృద్ధి సాధించే దిశగా బోర్డును కూడా సమర్థవంతంగా ముందుకు నడపాలని చెప్పి ఎం.డి. దానకిషోర్ గారికి ప్రభుత్వం ఇప్పటికే సూచించింది. తాను కూడా చాలా రకాల ప్రయత్నాలు చేస్తున్నారు, చాలా రకాల ప్రయోగాలు కూడా చేస్తున్నారు. హైదరాబాద్‌లో మంచినీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఏ సిస్టం అనే దానితో నిమిత్తం లేకుండా, ఓల్డ్ సిటీ, న్యూ సిటీ అనే తేడా లేకుండా అందరికీ కూడా మేము వాగ్దానం చేసిన విధంగా 150 లీటర్ల చొప్పున మంచినీటి సరఫరా చేస్తాం. అంటే, We have to cross-subsidize sometimes, we have to ensure that different systems are integrated, we have also to ensure that everything works upto the satisfaction of the people. I assure through the house Sir that the people of Hyderabad's drinking water requirements will be fully met by the Government and we will fully support the Hyderabad Metro Water Works and Sewerage Board to ensure that they deliver quality substance.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): جو سبسیڈی کسانوں کو دی جا رہی ہے وہ 5,000 کروڑ روپئے ہے۔ commercial and industrial consumers کے ذریعہ crose subsity کسانوں کو مل رہی ہے۔ APSRTC کو 520 کروڑ روپئے reimbursed کر رہے ہیں جو انہوں concession committer کو دے رہے ہیں ایک تجویز یہ ہے کہ جب 40% بغیر میٹر کے جو سربراہ کرنے کی بات کی جا رہی ہے اس کی تلافی کیلئے اگر 500 کروڑ روپئے بورڈ کو دئے جائیں تو اس سے صرف maintenance کا کام کیا جا سکتا ہے۔ آپ ان کو projects کی رقم دے رہے ہیں' ان کے دیکھ بھال اور establishment کے لئے کچھ نہیں مل رہا ہے۔ اس سے یہ ہو رہا ہے کہ چھوٹے 'چھوٹے 1 لاکھ و 2 لاکھ روپئے کے کام بھی نہیں کر پا رہے ہیں۔ آپ کی توجہ پانی کی supply پر ہے۔ اس کے ساتھ ساتھ حیدرآباد میٹرو بورڈ کو drainage کی ذمہ داری دی گئی ہے۔ drainage کی دیکھ بھال کے کاموں کے لئے بھی ان کے پاس پیسے دستیاب نہیں ہیں۔ ان upgradation کرنا تو چھوڑ دیجئے۔ کئی جگہوں پر pressure کم رہا تو booster لگانا پڑتا ہے اس کے لئے بھی ان کے پاس پیسے نہیں رہتے۔ میں مشورہ دیتا ہوں کہ 500 non-plan grant کروڑ روپئے دیں تو بہتر ہوگا۔

SRI K. TARAKA RAMA RAO:- I have more empathy towards Hyderabad Metro Water Works and Sewerage Board than anybody in the house today because I am the concerned Minister. I am definitely more concerned about Board's health than anybody else. But at the same time I would like to point out that definitely the Board is running in the financial losses. There is no doubt about it. We have been trying our level best to improve the financial health of the Board. 40 శాతం నాన్ రెవెన్యూ వాటర్ అని నేను ఏదైతే చెప్పానో అందులో నాన్ మీటర్డ్ కాదు, అందులో లైన్ లాసెస్ ఉంటాయి. ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఉంటాయి. దానితోపాటు కొన్ని చోట్ల మీటర్లు పెట్టకపోవడం లేదా ఫ్లాట్ రేట్లను పెట్టడం లాంటి ఇబ్బందులున్నాయి. అయినప్పటికీ, ఇంతకుముందు నేను గానీ, గౌరవ విద్యుత్ శాఖ మంత్రి గారు చెప్పినట్లు, ఏ రకంగానైతే రైతులకు, దళితులకు, గిరిజనులకు రాష్ట్రప్రభుత్వం విద్యుత్ విషయంలో కొన్ని రాయితీలు ఇస్తున్నదో, అదేరకంగా హైదరాబాద్‌లో కూడా చేయాలన్న ప్రయత్నం ఒకటి మేము చేస్తున్నాము. గతంలో కూడా Electricity Regulatory Commissionను కలిశాము, అప్పుడు వారు రిజెక్ట్ చేయడం జరిగింది. At the same time, we are thinking of another thing also sir, we are going back to Electricity Regulatory Commission and request again with the support of the Government. The second thing is that we will also plan, infact this is the proposal that I am mooting and I am going to request Hon'ble Chief Minister to consider it. ఈరోజు మా బోర్డు దగ్గర వివిధ

ప్రాంతాల్లో 2000ఎకరాల స్థలం ఉంది. విద్యుత్ శాఖ గనుక మాకు ఒకవేళ అనుమతి ఇచ్చినట్లయితే మేము అక్కడే సోలార్ ప్లాంట్ పెట్టి దానితో మా బోర్డుకు సరిపడా విద్యుత్‌ను సమకూర్చుకునే అవకాశం కూడా ఉంది. ఈ రకంగా off the grid boardను తీసుకుపోయే ఆలోచన కూడా చేస్తున్నాము. ఇప్పటికే చాలా విప్లవాత్మకమైన సంస్కరణలు బోర్డులో తీసుకొని వచ్చాం. ఇంకా కూడా తీసుకువస్తాం.

صاحب ایک چیز آپ کو بتانا چاہتا ہوں کہ بورڈ جو ہے آج ---

آپ نے جو بات بتائی کہ sewerage system کا اس سے کوئی تعلق نہیں لیکن چیرمین صاحب میں آپ کو ایک بات بتاتا ہوں، جعفری صاحب حیران ہو جائیں گے۔ بورڈ کے قیام کے بعد سے اب تک، جو آج کام کر رہا ہے وزیر کی حیثیت سے جب میں عہدہ کا charge لیا ہوں۔ جب ایک بار review کیا تھا۔ آج بورڈ کے پاس اطلاع نہیں ہے کہ کونسے pipeline کب بچھائے گئے ہیں۔

గతంలో పరిపాలించిన వారు ఏమి పరిపాలించారో, ఎట్లా పరిపాలించారో, ఏమి ఆలోచించారో, ఏమి ఆలోచించలేదో తెలియదు. కానీ, ఏ పైప్‌లైన్ ఎప్పుడు వేశారో అన్న సమాచారం కూడా బోర్డు దగ్గర లేదు. నిజాం కాలం నుండి ఈరోజు వరకు వివిధ దశల్లో సివరేజ్ పైపులు గానీ, నీటి సరఫరా పైపులు గానీ వేశారు. ఎప్పుడూ కూడా సమాచారం నిక్షిప్తం చేయలేదు.

کوئی database نہیں ہے۔ NTR Park کے بیچ میں ایک sinkhole بن گیا۔ یہ کیوں بنا اس کی کوئی تاریخ ہی نہیں تھی۔ کب بنا کب pipe بچھائے گئے۔ بورڈ کے پاس information نہیں ہے۔

కాబట్టి, చాలా మార్పులు తీసుకువచ్చేది ఉందని అంటున్నాను. చాలా రకాల సంస్కరణలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఎంత ప్రయత్నం చేస్తున్నామంటే, ఇదివరకు వారు చేయలేదని మేము వదిలిపెట్టలేదు. దాదాపుగా రూ.10కోట్ల ఖర్చుతో 18,000కిలోమీటర్ల డేటాని నిక్షిప్తం చేస్తున్నాము. ఎందుకంటే, మనకు భవిష్యత్తులో ఏ ప్రభుత్వం ఉన్నా, ఎవరున్నా ఇలాంటి బేసిక్ ఇన్‌ఫర్‌మేషన్ లేకపోతే ఎవరేమీ చేయలేరు. ఆ ఉద్దేశ్యంతోనే ప్రారంభించాం. ఈ సంవత్సరం సెప్టెంబరు వరకు ఆ సమాచారం నిక్షిప్తం చేసే కార్యక్రమం కూడా పూర్తవుతోంది. సీవరేజ్ క్లీనింగ్ కోసం మినీ జెట్టింగ్ మిషన్‌ను తీసుకువచ్చాం. రోబోట్స్‌ని కూడా ప్రవేశపెట్టబోతున్నాం. దేశంలో ఎక్కడా చేయలేదు. మనుషులు సీవరేజ్ క్లీనింగ్ చేసే పరిస్థితి ఉండగూడదు. Mannual scavenging ఉండగూడదనే ఉద్దేశ్యంతోనే చాలా ప్రయోగాలు ఈరోజు హైదరాబాద్ మెట్రో సీవరేజ్ బోర్డు చేస్తుంది. సీవరేజ్ మరియు వాటర్ సప్లై ఇవి రెండు కూడా మా బాధ్యత. మా పరిధి కూడా పెరిగింది. ఇదివరకు only core city ఉండేది. ఇప్పుడు ఓఆర్ఆర్ మొత్తంలో బోర్డే చేస్తుంది. Strength కూడా పెంచాల్సిన అవసరం ఉంది. ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ కూడా పెరుగుతాయి. కానీ, మా సర్వీస్ స్టాండర్డ్స్ కూడా పెంచుకోవాలి. కాబట్టి, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం. నిరంతరంగా ప్రభుత్వం వైపు నుండి బోర్డుకి సపోర్టు చేస్తాం, అండగా నిలబడతాము. హైదరాబాద్ నగర ప్రజలకు మాత్రం నీటి సరఫరా, సివరేజ్ విషయంలో ఢోకా లేకుండా చూసుకుంటామని నేను మాట ఇస్తున్నాను.

11.00 ఉ.

## ప్రభుత్వ విద్యా సంస్థలు

ప్రశ్న నెం.2728(88)

సర్వశ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి మరియు పూల రవీందర్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి గారు (విద్యా శాఖ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య రోజురోజుకి తగ్గిపోతున్న విషయం వాస్తవమేనా;

ఆ)అయితే, ఆ వివరాలేమిటి; అందుకు గల కారణాలేమిటి;

ఇ) ప్రైవేటు విద్యా సంస్థలకు అనుమతులను మంజూరు చేసే విషయంలో ఖచ్చితమైన చర్యలను చేపట్టడమవుతున్నదా;

ఈ) ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను సమకూర్చేందుకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలేమిటి?

**గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి గారు (విద్యా శాఖ) (శ్రీ కడియం శ్రీహరి):-** అ) & ఆ)

| సంవత్సరం | నమోదు లక్షలలో |
|---|---|
| 2015-16 | 27.92 |
| 2016-17 | 28.33 |
| 2017-18 | 27.61 |

2015-16 సంవత్సరంతో పోల్చగా, 2016-17 సంవత్సరంలో ప్రభుత్వం, (కెజిబివిలు, మోడల్ స్కూళ్ళ, నైవాసిక పాఠశాలలు) స్థానిక సంస్థల పాఠశాలలలో మొత్తం మీద నమోదు పెరిగిందని పై పట్టిక తెలుపుతున్నది. 2017-18 సంవత్సరంలో, పిల్లల నమోదుకు ఆధార్‌ను అనుసంధానించడం వల్ల ప్రధానంగా తగ్గుదల ఏర్పడింది. ఆంగ్ల మాధ్యమానికి తల్లిదండ్రులు ప్రాధాన్యతనివ్వడం, ఈ పాఠశాలలలో ప్రీ-ప్రైమరీ సెక్షన్లు లేకపోవడం వల్ల ప్రభుత్వం స్థానిక సంస్థల పాఠశాలలో ఈ తగ్గుదల ఏర్పడింది.

ఇ) కొత్త ప్రైవేటు పాఠశాలలను ప్రారంభించేందుకు, నిర్మాణ దృఢత్వం, ఫైర్ ఎన్ఓసి, స్థానిక సంస్థ ఎన్ఓసి, పారిశుద్ధ్య ధృవపత్రం మున్నగువంటి ప్రధానమైన చట్టబద్ధ ధృవపత్రాలన్నింటిని పాఠశాలలు కలిగి ఉండేలా కట్టుదిట్టం చేస్తూ ప్రభుత్వం అనుమతులను ఖచ్చితంగా క్రమబద్ధీకరిస్తున్నది.

ఈ) ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఈ క్రింది చర్యలను చేపట్టడమవుతున్నది.

i) ఉత్తమ సదుపాయాలు, అర్హులైన సిబ్బందితో మరిన్ని నైవాసిక పాఠశాలలను ప్రారంభించడం ద్వారా 5వ తరగతి నుండి ఆంగ్ల మాధ్యమం, నైవాసిక, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం.

ii) ప్రభుత్వ, స్థానిక సంస్థ పాఠశాలలలోని ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వారికి క్రమబద్ధ శిక్షణలు, ప్రధానోపాధ్యాయులకు నాయకత్వం నిర్వహణపై పునశ్చరణ కార్యక్రమాలను సమకూర్చడం.

iii) తరగతి, సబ్జెక్టుల నిర్దిష్ట అభ్యసన ఫలితాలపై మరింత దృష్టిని కేంద్రీకరించి ఉపాధ్యాయ కర పుస్తకాలు, పోస్టర్లు, లీఫ్‌లెట్లు వంటి నమూనాలలో ఈ విషయం గురించి మరింత అవగాహనను కల్పించడం.

iv) అభ్యాసన ఫలితాలను క్రమం తప్పకుండా మదింపు చేయడానికి జాతీయ సాఫల్యత సర్వేను నిర్వహించడం.

v) ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలలలో డిజిటల్ క్లాస్‌రూం బోధనను పటిష్టపరచడం.

vi) ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కెజిబివిలలో లభ్యంగా ఉన్న మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం.

vii) టిఎస్‌పిఎస్‌సి ఎంపికల ద్వారా ప్రభుత్వం, స్థానిక సంస్థల పాఠశాలలలో 8792 ఉపాధ్యాయుల ఖాళీ పదవులను భర్తీ చేయడం.

**శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):–** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ మూడు సంవత్సరాల కాలంలో పాఠశాలల హాజరుకు సంబంధించి అన్ని సవివరంగా తెలియజేశారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ తగ్గడానికి గల కారణాలు కూడా కొన్ని వివరించారు. ఈనాడు ప్రైవేటు పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ ఎడ్యుకేషన్ ఉన్నది. మన పాఠశాలలో ప్రీ–ప్రైమరీ ఎడ్యుకేషన్ లేకపోవడం వల్ల ఇబ్బంది ఎదురవుతోంది. ఈనాడు పిల్లల్లో చైతన్యం పెరిగింది. 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ చేయించాలనే ఉద్దేశం వారి తల్లిదండ్రులకు లేదు. కూలీ పని చేసుకునే వారు కూడా ఒకరోజు కూలీ పని చేసైనా సరే నా పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించి నట్లయితే, వారు ప్రయోజకులు అవుతారనే భావనతో ఆ పాఠశాలల్లో జాయిన్ చేసి, అక్కడనే కంటిన్యూ చేస్తున్నారు. అందువల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుంది.

మన ప్రభుత్వం రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం 5 సంవత్సరాలు నిండిన తరువాతనే అడ్మిషన్ తీసుకోవాలని చెబుతోంది. కానీ ప్రైవేటు పాఠశాలలకు ప్రీ–ప్రైమరీకి మనం అనుమతి ఇస్తున్నాం. కాబట్టి తప్పకుండా ప్రీ–ప్రైమరీని మన ప్రభుత్వ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఇంప్లిమెంట్ చేసినప్పుడే మన పాఠశాల వ్యవస్థను కాపాడుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దానిమీద ఏమైనా ఆలోచన చేస్తున్నారా?

రెండు – సిసిఇ (కంటిన్యూయస్ అండ్ కాంప్రెహెన్సివ్ ఎవాల్యుయేషన్) విధానం వల్ల ఉపాధ్యాయుడు విద్యాబోధనకు దూరమవుతున్నాడు. ఇచ్చిన ఫార్మాట్‌లు నింపడానికే టీచర్లకి సమయం సరిపోవడం లేదు. అలాగే అందులో ప్రాజెక్టు వర్క్ అనేది ఇంటర్నెట్‌తో కనెక్ట్ అయి ఉన్నది. గ్రామాలలో ఉండే పిల్లలకు ఆ ప్రాజెక్ట్ వర్క్‌కు నెట్ కనెక్ట్ ఫెసిలిటీ లేకపోవడం వల్ల కొద్దిగా ఇబ్బంది ఏర్పడుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీ వేసి ఆ సిసిఇ విధానం వల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని భావించి, పాక్షికంగా కేంద్రీయ విద్యాలయాల్లో కొంత మార్పు తీసుకొచ్చినటువంటి విషయాన్ని కూడా మీకు తెలియజేస్తున్నాను. మనం కూడా దాంట్లో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్లయితే బాగుంటుంది. ఏది ఇంప్లిమెంట్ చేసినా క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించాలి.

పిల్లల యొక్క ఆర్థిక, సామాజిక స్థితిగతులకు అనుగుణంగా మనం విద్యా విధానాన్ని రూపొందిస్తే విజయవంతమయ్యే అవకాశం ఉంది కనుక దయచేసి ఆ సిసిఇ విధానం మీద ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరమున్నది. అదేవిధంగా ఈరోజు మనం వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు కల్పిస్తున్నాం. దయచేసి నేను కోరేది ఏమిటంటే, ఈ శిక్షణలు ఒక వేసవికాలంలోనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

స్కూల్ రీ–ఓపెన్ నుంచి చివరి పని రోజుల వరకు ఉపాధ్యాయుడు తరగతి గదిలో విద్యా బోధనకే పరిమితమయ్యే విధంగా దానిని రూపకల్పన చేయవలసిన అవసరమున్నది. మధ్య మధ్యలో కొన్ని శిక్షణలు ఇవ్వడం వల్ల కొద్దిగా గ్యాప్

ఏర్పడుతుంది. మొన్న కూడా ఒక జిల్లాలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తే, నేను వెంటనే ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చాను. వారు వెంటనే క్యాన్సిల్ చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడే విధంగా కృషి చేయడం జరిగింది. దయచేసి ఏ శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినా కూడా వేసవికాలంలో ఏర్పాటు చేసినట్లయితే వాళ్లకు అకాడమిక్‌గా డిస్టర్బ్ కాదు.

అలాగే స్కూల్ కాంప్లెక్స్ మీటింగుల గురించి కొద్దిగా ఆలోచన చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ప్రైవేటు ఎడ్యుకేషన్‌ని కూడా నియంత్రించే విధంగా కొన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈరోజు జి.ఓ.నెం.1 ప్రకారం ఏ పాఠశాలలు అయితే లేవో వాటిమీద కొంత నియంత్రణ చేసి, మౌలిక వసతులే కాకుండా అందులో నాణ్యత కలిగిన ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. మన ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రమాణాలు పాటించని ప్రైవేటు పాఠశాలలను నియంత్రించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అలాగే ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండే విధంగా ఏమైనా పాఠశాలలను మెర్జ్ చేసే ఆలోచన ఉందా? తెలుపవలసిందిగా మీ ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ)ః–** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సంతృప్తికరమైన సమాధానం ఇచ్చారు సంతోషం. ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య తగ్గడానికి రకరకాల కారణాలు ఉన్నాయి. అందులో తెలంగాణ వచ్చిన తరువాత మంచి నాణ్యమైన విద్యను బీద ప్రజానీకానికి అందించాలని, మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఎలక్షన్ మ్యానిఫెస్టోలోనే కెజి టు పిజి పెట్టారు. దాంతో ఈనాడు 527 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి గారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను.

దీనితోపాటు ప్రభుత్వ పాఠశాలలను కూడా రక్షించుకోవలసిన అవసరం ఉంది. ఇందులో రెండు, మూడు సూచనలు తెలియజేస్తున్నాను. తల్లిదండ్రులు, వారికి చదువున్నా, లేకున్నా, రిక్షా తొక్కినా, కూలీ పని చేసైనా సరే, మా పిల్లలు ఇంగ్లీషు మీడియం చదువుకోవాలి, మూడేళ్ల వయసుకే ఎల్‌కెజి పేరుతో స్కూల్‌కు పంపాలని అనుకుంటున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో మూడేళ్లకే అడ్మిషన్స్ ఇస్తున్నారు, ఎల్‌కెజి, యుకెజి చదువుతున్నారు. మన టీచర్స్ ఇంటింటికి వెళ్లి, మీ పిల్లలను మా ప్రభుత్వ పాఠశాలలకు పంపించండి అంటే, ఐదేళ్ల పిల్లగాడు ఒక్కడు కూడా దొరకడం లేదు అధ్యక్షా.

గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని నేను, జనార్ధన్ రెడ్డి గారు, పాతూరి సుధాకర్ రెడ్డి గార్లు కోరితే, ఒక సమావేశం ఏర్పాటు చేసి, అందులో ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాంతో కొంత ప్రయోజనం కలిగింది. ఒకటవ తరగతి నుండి ఇంగ్లీషు మీడియం మన ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఒకటవ తరగతి వరకు ఐదేళ్లు నిండిన పిల్లలు దొరకడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాలు వేరే లేకుండా మన ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానం చేసి, అక్కడ ఒక ఆయా, ఒక టీచర్ ఉంటారు, ఇక్కడ ఇద్దరు టీచర్లు ఉంటారు. ఈ నలుగురితో మనం కూడా ఎల్‌కెజి, యుకెజి ప్లాన్ చేసినట్లయితే పిల్లల సంఖ్య ఎక్కువ పెరిగే అవకాశం ఉంటుంది. దీంట్లో ప్రభుత్వానికి కూడా ఖర్చు తగ్గుతుంది, పిల్లలకు మంచి నాణ్యమైన విద్యను కల్పించే విధంగా ఉంటుందని నాయొక్క సూచన.

మండల పరిధిలో సుమారు 60 ప్రాథమిక పాఠశాలలు పని చేస్తున్నాయి. 8 మంది పిల్లలు ఉన్న స్కూల్ ఉంది, 300 మంది పిల్లలు ఉన్న స్కూల్ ఉంది, 1500 మంది పిల్లలు ఉన్న స్కూల్ కూడా ఉంది. నా అభిప్రాయం ఏమిటంటే, ఒక మండలంలో పదో, పదిహేనో గ్రామ పంచాయతీలు ఉంటాయి. ఆ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ఆవాస ప్రాంతాలలోని పాఠశాలల్లో 8 మంది పిల్లలు ఉండొచ్చు, ఇద్దరు టీచర్లు ఉండొచ్చు. ఆ పిల్లలను, టీచర్లను తీసుకొచ్చి గ్రామ పంచాయతీ పరిధిలో ఒక మంచి పాఠశాలను ఏర్పాటు చేసి, సెమి రెసిడెన్షియల్‌గా మార్చి, ఉదయం పూట ఒక గ్లాసు పాలు, కొద్దిగా బ్రేక్‌ఫాస్ట్ ఇస్తే బ్రహ్మాండంగా సంఖ్య పెరుగుతుంది. ప్రతి కుగ్రామానికి ఆటోలు నడుస్తుంటాయి కాబట్టి ఆ పిల్లలకు ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు ఇచ్చినట్లయితే బాగుంటుంది.

రెండు – ప్రైవేటు పాఠశాలలు పట్టణంలో ఉంటాయి, వాటి బస్సులు మాత్రం 30 కిలోమీటర్ల వరకు తిరుగుతుంటాయి. ఇన్ని కిలోమీటర్ల వరకు బస్సు వెళ్లి ఫీడింగ్ చేసుకునే విధంగా ఒక నియంత్రణ పెట్టాలి. అదేవిధంగా గ్రామ స్థాయిలో కూడా ప్రైవేటు పాఠశాలలకు అనుమతి ఇస్తున్నారు. కాబట్టి గ్రామ స్థాయిల్లో ప్రైవేటు పాఠశాలలకు అనుమతి ఇవ్వకూడదు. ఈ రెండు విషయాలు తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. ధన్యవాదాలు.

**శ్రీ కడియం శ్రీహరిః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలు అన్నింటినీ కూడా ఇప్పటికే విద్యా శాఖ పరంగా సమీక్ష చేసి, అందులో కొన్ని సూచనలపైన నిర్ణయం తీసుకొని, అమలు చేస్తున్న విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు

తెలియజేస్తున్నాను. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల పైన నమ్మకం కలిగించడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచే ప్రయత్నం చేయడం, అలాగే ఇంగ్లీష్‌మీడియంను కూడా ఇంట్రడ్యూస్ చేయడం, వీటన్నింటి ద్వారా ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో రిటెన్షన్ రేట్‌తోపాటు ఎనోరోల్‌మెంట్ కూడా పెరుగుతున్నది.

అలాగే మన రాష్ట్రంలో కెజి టు పిజిలో భాగంగా పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం వలన జనరల్ స్కూల్స్‌లో చదువుతున్న కొంతమంది విద్యార్థులు అక్కడ బెటర్ ఫెసిలిటీస్ ఉంటాయి, ఎడ్యుకేషన్‌తోపాటు మనకు బోర్డింగ్ ఫెసిలిటీ ఉంటుంది, అకామడేషన్ కూడా ఉంటుందనే ఉద్దేశంతో బాలికలు ఎక్కువగా గురుకుల పాఠశాలల వైపు వెళుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా ఆధార్ లింక్‌డ్ ఎన్‌రోల్‌మెంట్ ఇంట్రడ్యూస్ చేయడం వల్ల బోగస్ ఎన్‌రోల్‌మెంట్ పూర్తిగా తగ్గిపోయింది. గతంలో చాలా పాఠశాలల్లో 10 మంది ఉంటే, 40 మంది ఉన్నట్లుగా, 20 మంది ఉంటే, 50 మంది పిల్లలు ఉన్నట్లుగా పెంచి చూపించే ఆనవాయితీ ఉండేది. ఎప్పుడైతే మేము ఆధార్ లింక్‌డ్ ఎన్‌రోల్‌మెంట్ మరియు చైల్డ్‌వైజ్ మానిటరింగ్ సిస్టంని మేము ఇంట్రడ్యూస్ చేశామో అప్పటి నుండి ఖచ్చితంగా ఎంతమంది పిల్లలు మన స్కూళ్లల్లో ఉంటున్నారని తెలుస్తుంది. దాని ద్వారా బోగస్ ఎన్‌రోల్‌మెంట్ ఎలిమినేట్ అయిన తరువాత ఈరోజు కరెక్టుగా ఎన్‌రోల్‌మెంట్ 27,61,000 ఉన్నదని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీతోపాటు ఎల్‌కెజి, యుకెజి కూడా ఇంట్రడ్యూస్ చేస్తే బాగుంటుందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకునే మనం దాదాపు 11,800 పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలను కూడా ఈ ప్రెమిసెస్‌లోనే నిర్వహిస్తున్నాం. ప్రైమరీ స్కూల్స్‌లో నడిచే అంగన్‌వాడీ కేంద్రం యొక్క మేనేజ్‌మెంట్ గాని, లేకపోతే సూపర్‌వైజరీ బాధ్యతలు కూడా అక్కడ ఉన్న ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్‌కే అప్పజెప్పడం జరిగింది. ఎక్కడైతే ప్రైమరీ స్కూల్స్‌లో అకామడేషన్ అందుబాటులో ఉందో, అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహించడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులో ఉందో అక్కడ మనం ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మీరు అన్నట్లుగా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రైమరీ స్కూల్స్‌లోనే ఏర్పాటు చేస్తున్నాం కాబట్టి, తప్పకుండా మీరు చెప్పే ఆలోచన ఎల్‌కెజి, యుకెజి కూడా ఎక్కడైతే అంగన్‌వాడీ కేంద్రాలు ప్రైమరీ స్కూల్ ప్రెమిసెస్‌లో పనిచేస్తున్నాయో, అక్కడ ప్రీ-ప్రైమరీ క్లాసెస్‌లు కూడా నడిపించడానికి తప్పకుండా ఆలోచన చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే గతంలో అకడమిక్ ఇయర్ మధ్యలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేది. ఈ సంవత్సరం మనం వేసవికాలంలో మాత్రమే ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబోతున్నాం. అదేకాకుండా దాదాపు 10,944 మంది ఉపాధ్యాయులకు ప్రైమరీ స్కూల్స్‌లో 1వ తరగతి, 2వ తరగతి, 3వ తరగతులలో ఇంగ్లీష్ బోధన చేయడానికి వాళ్లకు మనం శిక్షణ తరగతులను కూడా కండక్ట్ చేసుకున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ప్రధానంగా సిసిఇ విధానం మీద భారత ప్రభుత్వం ఒక నివేదిక ఇచ్చిందని, ఆ నివేదిక ఆధారంగా సమీక్ష చేస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు చెప్పారు. తప్పకుండా సిసిఇ విధానం మన పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడానికి దోహదపడుతుందనే ఉద్దేశంతో మనం ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఒకవేళ అది భారంగా మారుతుందనే అభిప్రాయం గనుక ఉంటే తప్పకుండా దానికి సమీక్ష చేసి, మీ అందరితో చర్చించిన తర్వాతే ఒక నిర్ణయం తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులను ఆకర్షించే విధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో ప్రధానంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు స్టూడెంట్ ఫెసిలిటీస్‌ను ఏర్పాటు చేయడం గాని లేదా ఈ సంవత్సరం మే నెల చివరి వరకు 8,792 కొత్త ఉపాధ్యాయులను నియామకం చేయడం గాని, ఇన్ సర్వీసులో ఉన్న టీచర్లకు శిక్షణ తరగతులు ఇవ్వడం గాని లేదా కొత్తగా మరి కొన్ని ప్రైమరీ స్కూల్స్‌లో అవసరాన్ని బట్టి ఇంగ్లీష్ మీడియం శిక్షణలను ప్రారంభించడం గాని, అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రీ-ప్రైమరీలు కూడా మొదలు పెట్టే విధంగా, మేము తప్పకుండా ఈ వేసవికాలంలో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా ప్రభుత్వ పాఠశాలల పైన ప్రజలకు నమ్మకం కలిగేటట్లు, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య మన పాఠశాలల్లో లభించే విధంగా చర్యలు తీసుకుంటామని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనా పథకం అమలు

ప్రశ్న నెం.2581(89)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సిః– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణ రాష్ట్రంలో "ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం" క్రింద వర్తింపు చేసిన పంటల వివరాలేమిటి;

ఆ) రైతులు పంట వారీగా చెల్లించాల్సిన ప్రీమియం పరిమాణం ఎంత;

ఇ) చిన్నకారు రైతులకు బీమా ప్రీమియం నిమిత్తం సబ్సిడీని చెల్లించడమవుతున్నదా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి)ః–** అ) పిఎంఎఫ్‌బివై క్రింద వర్తింపుజేసిన కాలం – పంటల వివరాలు:

| ఈ దిగువ పథకాల క్రింద వర్తింపు చేసిన పంటలు | ఖరీఫ్ కాలం | రబీకాలం |
|---|---|---|
| పిఎంఎఫ్‌బివై | వరి, మొక్కజొన్న, జొన్న, కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, పసుపు, వేరుసెనగ | వరి, మొక్కజొన్న, జొన్న, పెసలు, మినుములు, శనగ, వేరుసెనగ, ప్రొద్దు తిరుగుడు, నువ్వులు, ఉల్లి |
| ఆర్‌డబ్ల్యుబిసి ఐఎస్ | పత్తి, ఎండుమిర్చి, పామాయిల్, బత్తాయి | మామిడి |

రైతు చెల్లించాల్సిన గరిష్ట బీమా ఛార్జీలు :

| పంటలు | కాలం | ప్రీమియం రేట్లు |
|---|---|---|
| ఆహార ధాన్యాలు & నూనె గింజలు | ఖరీఫ్ | బీమా చేసిన మొత్తంలో 2శాతం లేదా ఆక్చూరియల్ రేట్లు |
| | రబీ | బీమా చేసిన మొత్తంలో 1.5శాతం లేదా ఆక్చూరియల్ రేట్లు |
| వార్షిక వాణిజ్య & ఉద్యానవన పంటలు | ఖరీఫ్ & రబీ | బీమా చేసిన మొత్తంలో 5శాతం లేదా ఆక్చూరియల్ రేట్లు |

రైతు చెల్లించాల్సిన పంటల వారీ ప్రీమియంను అనుబంధ రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ప్రశ్న నెం. 2581కు అనుబంధం

**రైతు చెల్లించాల్సిన పంట వారి ప్రీమియం ఈ క్రింది విధంగా ఉంది.**

| వరుస సంఖ్య | ఖరీఫ్–2017 | | రబీ–2017–18 | |
|---|---|---|---|---|
| | పంట | హెక్టారుకు ప్రీమియం రూ.లలో | పంట | హెక్టారుకు ప్రీమియం రూ.లలో |
| | పిఎంఎఫ్‌బివై (2 శాతం) | | పిఎంఎఫ్‌బివై (1.5 శాతం) | |
| 1. | వరి | 1450 | వరి | 1088 |
| 2. | మొక్కజొన్న | 1250 | మొక్కజొన్న | 938 |
| 3. | జొన్న | 550 | జొన్న | 413 |
| 4. | కందులు | 700 | పెసలు | 488 |
| 5. | పెసలు | 650 | మినుములు | 413 |
| 6. | మినుములు | 550 | శనగలు | 600 |
| 7. | సోయాబీన్ | 750 | వేరు సెనగ | 1088 |
| 8. | వేరు సెనగ | 1450 | ప్రొద్దు తిరుగుడు | 563 |
| 9. | పసుపు | 2500 | నువ్వులు | 413 |
| | | | ఉల్లి | 675 |
| | ఆర్‌డబ్ల్యు బిసిఐఎస్ (5 శాతం) | | ఆర్‌డబ్ల్యు బిసిఐఎస్ (5 శాతం) | |
| 1. | పత్తి | 4125 | మామిడి | 3125 |
| 2. | ఎండు మిర్చి | 5250 | | |
| 3. | ఆయిల్ పాం | 3750 | | |
| 4. | బత్తాయి | 4375 | | |

ఇ) పిఎంఎఫ్‌బివై క్రింద బీమా చేస్తున్న వారి పంటలకు చిన్నకారు రైతు, సన్నకారు రైతు, పెద్ద కారు రైతులతో నిమిత్తం లేకుండా రైతులందరికీ ప్రభుత్వం ప్రీమియం సబ్సిడీని చెల్లిస్తుంది.

ఈ) 2016-17 సంవత్సరంలో రాష్ట్రం చెల్లించిన రాష్ట్ర వాటా ప్రీమియం సబ్సిడీ రూ.9598.82 లక్షలు.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ మంత్రి గారు "ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం" రైతులందరికీ తప్పనిసరి అనే మాట చెప్పారు. అంటే ప్రీమియం చెల్లిస్తున్నారు కాబట్టి తప్పనిసరిగా రైతులందరూ ఈ పథకం పరిధిలోకి వస్తారు. వివిధ బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకుంటున్న వారికి, వారు చెల్లించవలసిన ప్రీమియం ఏదైతే ఉన్నదో దానిని బ్యాంకు వారు ఆ రుణాల నుంచే మినహాయిస్తున్నారు. చాలా మంది రైతులు ఎక్కువ ప్రీమియం చెల్లించవలసి వస్తుందనే ఉద్దేశంతో ఒక పంటకు బదులుగా ఇంకొక పంట పేరు రాస్తున్నారు. దానివల్ల రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. కాబట్టి దాని నుండి విముక్తి కలిగే అవకాశం ఉన్నదా?

రెండు - చాలా మంది ఎస్సీ, ఎస్టీ రైతులు మరియు మహిళలు కూడా వ్యవసాయం చేస్తున్నారు. అంటే సాధారణ రైతుకన్నా ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఏమైనా ప్రత్యేకమైన రాయితీ ఉంటుందా? తెలుపవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. మూడు - కొన్ని పంటలకు మండలం యూనిట్‌గా ఉన్నది, కొన్ని పంటలకు గ్రామం యూనిట్‌గా ఉన్నది. రైతులు చెప్పేది ఏమిటంటే, అసలు ఏ పంటకు ఆ పంటకు సంబంధించిన బీమా ఉంటే బాగుంటుందని అంటున్నారు. నేను ఒక మండలం పరిశీలిస్తే అధ్యక్షా, అసలు వారు ప్రీమియం చెల్లించిందే కోట్ల రూపాయలు అవుతున్నది, వాళ్లకు వచ్చే ఆదాయం ఏమి లేకుండా ఉన్నది. అందువల్ల ఈ బీమా పథకాన్ని రైతులు ఇష్టపడటం లేదు. కాబట్టి ఈ మూడు అంశాల మీద స్పష్టత ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు అడిగినటువంటి మొదటి ప్రశ్నలో కొంత వాస్తవం ఉంది. బ్యాంకు నుండి ఈ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఒక పంటకు ఎక్కువ ఉంటుంది, ఒక పంటకు తక్కువ ఉంటుంది. ఉదాహరణకు పత్తి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఎక్కువ ఉంది. పత్తి పంటకు లోన్ తీసుకుంటాడు, కానీ అక్కడ మొక్కజొన్న పంట వేస్తాడు. పంట నష్టపోయినప్పుడు ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్లు ఏమంటున్నారంటే - నువ్వు పత్తి పంటకు ప్రీమియం కట్టావు, కానీ మొక్కజొన్న పంట వేశావు కాబట్టి నీకు క్లెయిమ్ వర్తించదని చెబుతున్నారు.

11.20 ఉ. గత సీజన్‌లో పంటల బీమా పథకాల గురించి రైతులకు అవగాహన కలిగించడం కోసం ప్రతి మండలంలో వాహనాలను ఏర్పాటు చేసి కరపత్రాలను, గోడ పత్రికలను, 3, 4 రోజులు పంచడం జరిగింది. రైతులకు అవగాహన కలిగించడానికి గౌరవ సభ్యులందరూ పాలుపంచుకున్నట్లైతే రైతులు పడే ఇబ్బందుల నుండి దూరం చేయగలుగుతాము. రైతులందరూ ఏ పంట వేసుకుంటే ఆ పంటకు మాత్రమే ప్రీమియమ్ కట్టే విధంగా చూడాలని దాని ద్వారా ఆ పంటకు రైతుకు నష్టం కలిగినప్పుడు బీమా కంపెనీలు వారిని కొంత ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుంది.

రెండవ ప్రశ్నకు సమాధానంగా ఎస్సీ, ఎస్టీ, మహిళలకు అందరికీ సమానం. మూడవ ప్రశ్నకు సమాధానంగా మన ప్రభుత్వం ఇదే హౌస్‌లో మనం తీర్మానం చేసి పంపించడం జరిగింది. గ్రామ యూనిట్ వల్ల, మండల యూనిట్ వల్ల లాభం లేదు. 'దొంగది కాదు, ఇంటికి రాదు' అనే సామెత లాగా దయచేసి ఏ రైతు నష్టపోతే ఆ రైతుకు నష్టపరిహారం చెల్లించాలి. ఉదాహరణకు కారుకి నష్టం జరిగితే కారుకు నష్టపరిహారం ఇస్తున్నాము. ఇల్లుకు నష్టపరిహారం జరిగితే ఇంటికి నష్టపరిహారం ఇస్తున్నాము. ఒక్క కారుకు నష్టం జరిగితే ఆ ఊరిలో ఉన్న కార్లన్నింటికి నష్టపరిహారం ఇవ్వడం లేదు కదా! అదే విధంగా ఇక్కడ రైతులకు గ్రామాల వారీగా కాకుండా రైతుల వారీగా ఏ పంట నష్టపోతే దానికి నష్టపరిహారం ఇవ్వాలని శాసన సభలో, పరిషత్తులో కూడా తీర్మానం చేసి పంపించడం జరిగింది. ఆ తీర్మానం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

అయినప్పటికీ మన కోరిక మేరకు ఒక చిన్న వెసులు బాటును కలిగించడం జరిగింది. వడగండ్ల వాన, పంట నిలువునా నీటిలో మునిగిపోతే, కోసిన పంట 14 రోజులలో నీటిలో మునిగిపోతే ఈ మూడింట మాత్రం మన కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం farmer as a Unitగా ఇవ్వడానికి ఒప్పుకున్నది. దయచేసి గౌరవ సభ్యులు దీనిని గ్రహించవలసిందిగా కోరుతున్నాను.

విలేజ్ యూనిట్ల వారీగా అన్నారు. వాస్తవాలు చూస్తుంటే ఈ పథకం ఎంత ఘోరంగా ఉందంటే ఆదిలాబాద్ జిల్లాలో మేజర్ క్రాప్స్ సోయాబీన్, జోవర్, గ్రీన్ గ్రామ్, రెడ్ గ్రామ్, బ్లాక్ గ్రామ్ వీటన్నింటికి విలేజ్ యూనిట్లుగా చూస్తారు. ప్రతి ఒక్క మేజర్ క్రాప్‌కు సోయాబీన్‌కు మాత్రమే విలేజ్ యూనిట్,

మిగతా అన్నింటికి మండల యూనిట్‌గా వేస్తారు. మంచిర్యాలలో ఒక్క వరికి మాత్రమే గ్రామ యూనిట్, మిగతా మేజ్, రెడ్ గ్రామ్‌కు మండల యూనిట్. వరంగల్ రూరల్‌లో వరికే గ్రామ యూనిట్, మిగతా మేజ్, గ్రౌండ్‌నట్, పసుపుకు మండల యూనిట్ వర్తిస్తుంది. ఈ విధంగా ప్రతి జిల్లాకు ఒక్కటే పంట గ్రామం యూనిట్. మిగతా పంటలన్నీ మండల యూనిట్లు. మనం కోరుతుంది గ్రామం కాదు, మండలం కాదు, ఏ రైతు పంట నష్టపోతే ఆ రైతుకు నష్టాన్ని చెల్లించాలని బీమా కంపెనీలను డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటికీ ఢిల్లీకి వెళ్లినప్పుడు శ్రీ రాధా మోహన్ సింగ్ గారిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. దీనిని ప్రధానమంత్రిగారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. గ్రామం యూనిట్‌గా కాకుండా రైతు యూనిట్‌గా తీసుకుంటేనే రైతుకు లాభం జరుగుతుందని శాసన సభలో మరియు శాసన మండలిలో తీర్మానం చేయడం జరిగింది. మనం ఇచ్చిన విజ్ఞాపన పత్రం అక్కడ పెండింగ్‌లో ఉన్నది. దానిని గౌరవ సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను.

యునైటెడ్ ప్యాకేజ్ పథకం అనే మరొక పథకం ఉంది. ఇది కొద్దిగా లాభసాటిగా ఉంది. ఈ పథకం క్రింద ప్రయోగాత్మకంగా 7, 8 జిల్లాలను తీసుకోవడం జరిగింది. దీని క్రింద రూ.12/- ప్రీమియం కడితే రూ. 2 లక్షలు వస్తాయి. సహజ మరణమైతే రూ. 330/- ప్రీమియం కడితే రూ.2లక్షలు వస్తాయి. ఇల్లు నష్టపోతే రూ. 40/- ప్రీమియం కడితే రూ.50,000లు ఇస్తారు. ఇంటిలోని ఆస్థి నష్టపోతే రూ.20/- ప్రీమియం కడితే రూ.20,000 ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా వ్యవసాయ పంపు సెట్ చెడిపోతే రూ.438 ప్రీమియం కడితే రూ. 25,000 ఇస్తారు. ట్రాక్టర్‌కి రూ. 2,730 ప్రీమియం కడితే రూ.50,000 ఇస్తారు.

విద్యార్థి భద్రత బీమా పథకం(యునైటెడ్ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ స్కీమ్)లో ఒక విద్యార్థికి రూ.75 కడితే ఆ అబ్బాయి తల్లి లేదా తండ్రి చనిపోతే ఆ విద్యార్థికి రూ.50,000 ఇస్తారు. వారు చెప్పినట్లుగా విలేజ్ యూనిట్, మండల యూనిట్ వల్ల లాభం లేదు. గ్రామం, మండలం కాకుండా రైతు యూనిట్‌గా ఉంటేనే బీమా వల్ల రైతులకు న్యాయం జరుగుతుంది.

## సింగరేణి కాలరీస్‌లో ఒప్పంద మరియు పొరుగు సేవల కార్మికులు

ప్రశ్న నెం.2768 (90)

శ్రీ.ఎస్. రామచంద్రరావు, ఎం.ఎల్.సి:- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపాదికన సింగరేణి కాలరీస్‌లో పని చేస్తున్న కార్మికుల సంఖ్య ఎంత;

ఆ) ఇతర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న వర్కర్లతో సమానంగా వీరికి కనీస వేతనాలతో పాటుగా బోనస్‌ను చెల్లించే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి;

ఈ) వారి సర్వీసును క్రమబద్ధీకరించి, శాశ్వత పదవులలో వారిని నియమించాలని కూడా యోచించడమయిందా?

**గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్ రెడ్డి):-** అ) ఎస్‌సిసిఎల్‌లోని కొన్ని ప్రధానేతర కార్యకలాపాలలో, తాత్కాలిక స్వభావపు తక్కువ విలువ జోడింపు ఉపాధి/ఉపాధులలో కాంట్రాక్టర్లు నియోగించిన దాదాపు **14,921** మంది ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్నారు.

ఆ) మరియు ఇ) కేంద్రప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటించిన విధానం మేరకు ఎస్‌సిసిఎల్ కనీస వేతనాలను చెల్లిస్తున్నది. అయితే, 1971, కాంట్రాక్టు లేబర్ (నిషేధ, క్రమబద్ధీకరణ) చట్టం ప్రకారం బోనస్ చెల్లించే అంశానికి సంబంధించి కాంట్రాక్టరు వేతనాలను చెల్లించని పక్షంలో ప్రధాన యజమాని అయిన ఎస్‌సిసిఎల్ వేతనాలను చెల్లించాల్సి ఉంటుంది. 1965, బోనస్ చెల్లింపు చట్టం క్రింద బోనస్‌ను వేతనంగా పరిగణించనందున ఎస్‌సిసిఎల్ బోనస్ చెల్లించాల్సిన అవసరం లేదు.

ఈ) ఎస్‌సిసిఎల్ కొన్ని ప్రధానేతర కార్యకలాపాలను బయటి ఏజన్సీలకు ఔట్‌సోర్సింగ్ చేస్తుంది. ఇవి కాంట్రాక్టు లేబర్‌ను నియోగిస్తున్నాయి. అందువల్ల కంపెనీ కాంట్రాక్టర్లు నియోగించిన వ్యక్తుల మధ్య "యజమాని ఉద్యోగి" సంబంధం ఉండదు. వ్యక్తులను కంపెనీ నియోగించలేదు మరియు వారిపై ఎటువంటి నియంత్రణ లేదు. అందువల్ల నియమాల ప్రకారం కాంట్రాక్టు వర్కర్ల క్రమబద్ధీకరణ సాధ్యం కాదు.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు:-** అధ్యక్షా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను లేబర్ కాంట్రాక్ట్ చేసి వివిధ ఏజన్సీలకు ఇవ్వడం జరిగిందో అదే కాకుండా మనకున్న సమాచారం ప్రకారం సింగరేణిలో డైరెక్ట్‌గా సింగరేణికి సంబంధించినటువంటి డైరెక్ట్ కాంట్రాక్ట్ ఉద్యోగాలు కూడా ఒక ఏజన్సీలో పనిచేస్తున్నారని తెలిసింది. అది ఎంత వరకు వాస్తవం? అదే విధంగా కాంట్రాక్ట్ వేతనాలను కాంట్రాక్ట్ లేబర్‌కు జనవరి, 2013వ సంవత్సరంలో కోల్ ఇండియా వారు కాంట్రాక్ట్ లేబర్స్‌కు ఇచ్చే వేతనాలు ఏవైతే

ఉన్నాయో అవి కూడా సింగరేణి కాలరీస్‌కు వర్తిస్తుందని చెప్పి తీసుకోవడం జరిగింది. గత ఎన్నికలప్పుడు కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేసే వారు తమ ఉద్యోగాలు శాశ్వత ఉద్యోగాలు అవుతాయని ఆశ కలిగింది. అయితే, ఈ విషయంలో కోల్ ఇండియా వారు ఇచ్చే వేతనాలు వీరికి కూడా వర్తించే విధంగా ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డిః–** అధ్యక్షా, కోల్ ఇండియాకు సంబంధించిన వాటిని మనం అమలు చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే కోల్ ఇండియా వారు ఏర్పాటు చేసిన హై పవర్ కమిటీ ఏదైతే ఉందో దానిలో మనం భాగస్వాములం కాము. ఎస్‌సిసిఎల్‌కు మనకు సంబంధం లేదు. అవి మనకు వర్తిస్తాయనే విషయాన్ని మనం ఎప్పుడు చెప్పలేదు. ఎస్‌సిసిఎల్ ఎప్పుడు ప్రత్యక్షంగా కాంట్రాక్ట్ కార్మికులను పెట్టుకున్నది లేదు. పూర్తిగా మధ్య కాంట్రాక్టర్ల ద్వారానే జరుగుతుంది. మనం ఎప్పుడు వారిని నియమించలేదు. కోల్ ఇండియాకు సంబంధించినటువంటి వారి యొక్క ఆస్తులు, వారి పని విధానాలు, వారి నిబంధనలు వారివి. మన కంపెనీ వేరు. కేంద్ర ప్రభుత్వం మినిమమ్ వేజెస్ యాక్ట్ ప్రకారం ఏవైతే ఇస్తున్నదో వాటిని మనం అమలు చేస్తున్నాం. కొన్ని సందర్భాలలో మినిమమ్ వేజెస్ యాక్ట్ ప్రకారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంటే తెలంగాణ ప్రభుత్వానివే ఎక్కువ వేతనాలు ఉంటే వీటినే అమలు చేస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వేతనాలలో ఏది ఎక్కువగా ఉంటే వాటిని అమలు చేస్తున్నాం.

## ప్రత్యేక ప్రస్తావనలు

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః–** అధ్యక్షా, డిప్లొమా ఇన్ ఫార్మసీ, బ్యాచ్‌లర్ ఇన్ ఫార్మసీ, మాస్టర్ ఇన్ ఫార్మసీ చేసినటువంటి వారు ఉత్తీర్ణత పొందగానే వారు కౌన్సిల్ ఆఫ్ ఫార్మసీలో రిజిస్టర్ చేసుకోవాలి. కౌన్సిల్ ఆఫ్ ఫార్మసీ కార్యాలయం గతంలో హైదరాబాదులో ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దానిని గుంటూరుకు షిఫ్ట్ చేయడం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో ఉన్న వారందరూ గుంటూరుకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవలసి వస్తోంది. కాబట్టి, మన రాష్ట్రంలో ఉన్న కౌన్సిల్ కార్యాలయం యధావిధిగా హైదరాబాద్‌లోనే కొనసాగేటట్లుగా చూడాలని గౌరవ మంత్రిగారిని విజ్ఞప్తి చేసుకుంటున్నాను.

**శ్రీ కడియం శ్రీహరిః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సమస్య పరిష్కారం కోసం సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకొస్తామని తెలియజేస్తున్నాను.

**శ్రీ టి. భాను ప్రసాద రావు (స్థానికసంస్థలు – కరీంనగర్)ః–** అధ్యక్షా, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో దాదాపు 900 మందికి పైగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులు పనిచేస్తున్నారు. దానిలో శాశ్వత ఉద్యోగులు 94 మంది మాత్రమే ఉండగా మిగిలిన వారు కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్నారు. ఈ మధ్యకాలంలో దానిలో 30 మంది ఉద్యోగులను టెర్మినేట్ చేయడం జరిగింది. ఈ 30 మంది దాదాపు 10 నుండి 18 సంవత్సరాలుగా వంట వారిగా, స్టివార్డ్స్‌గా కొనసాగుతున్నారు. కార్పొరేషన్‌లో జరుగుతున్న కొన్ని విషయాల పట్ల వారు ప్రస్తావించినందువల్ల అక్కడ ఉన్న అధికారులు వీరి మీద చర్యలు తీసుకున్నట్లుగా చెబుతున్న పరిస్థితి ఉంది. దాదాపు 10 నుండి 18 సంవత్సరాలుగా పని చేస్తున్న వీరిని టెర్మినేట్ చేయడం వలన వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంటుంది. అక్కడ వీరి స్థానంలో కొత్త వారి నియామకం కోసం ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలుస్తుంది. ఉన్న 94 శాశ్వత ఉద్యోగులలో దాదాపు 86 మంది 2022సంవత్సరం వరకు పదవీ విరమణ పొందడానికి సిద్ధంగా ఉన్నారు. మిగిలిన వారందరూ కూడా కాంట్రాక్ట్ ఉద్యోగులే ఉండే పరిస్థితి ఉంది. ఇంత సర్వీసు ఉన్న వాళ్లు ఒకటేసారి వెళ్లిపోతే కొత్తగా వచ్చే వారితో కార్పొరేషన్ విధులను నిర్వహించడం కూడా కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఆ ఉద్యోగుల మధ్యలో ఉన్నటువంటి అంతర్గత కలహాల వల్ల ఈ సమస్యలకు దారి తీసింది కాబట్టి, మానవతా దృక్పథంతో వారిని కన్సిడర్ చేయాలని, కంటిన్యూ చేయాలని, వారందరికి పునరావాసం కల్పించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరిః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ టి. భానుప్రసాద రావుగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సమస్య పరిష్కారం కోసం సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకొస్తామని తెలియజేస్తున్నాను.

جناب چیر مین(Janab Chairman): سلیم صاحب آپ ایک منٹ بات سنیے۔ اس سے پہلے کبھی بھی آپ نے Special Mention میں بات نہیں کیے شائد۔ Special Mention کا مطلب ایک پیپر پر اٹھائے جانے والے مسئلہ کو لکھ کر دیں تو اس کا منسٹر صاحب کے پاس نوٹ جاتا ہے۔ اس کے بعد اس کو ڈپارٹمنٹ کے حوالہ کیا جاتا ہے وہاں سے اس کا جواب آتا ہے۔ خالی ایک پیپر دینے سے اس کو Special Mention نہیں کہتے اور بنا دستخط کے اس کو Special Mention نہیں کہتے۔ چیف وہپ یا وہپ کے پاس نہیں تو پلا راجیشور کے پاس جا کر کیس کس طرح mention کرنا اس کے معلومات حاصل کر کے آپ written میں لکھ کر دیں۔ آج صرف آپ کی تکلیف بتائیں سب لوگ سن لیتے مگر معاملہ آگے نہیں بڑھتا۔

جناب محمد سلیم(Janab Mohammed Saleem): ٹھیک ہے۔ میں بعد میں کہوں گا۔

جناب چیر مین(Janab Chairman): ٹھیک ہے، آپ کی مرضی۔ Thank you

## పిటీషన్స్

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:** అధ్యక్షా, రాష్ట్రంలో యూజీసి స్కేల్ పొందుతున్నటువంటి లెక్చరర్స్‌కు 1.1.2016 నుండి పిఆర్‌సీ అమలోకి వస్తుంది. కాని 2016 నుండి ఇప్పటి వరకు చాలా మంది లెక్చరర్స్ పదవీ విరమణ పొందారు. వారికి పింఛను నిర్ణయం కాకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, పదవీ విరమణ పొందిన వారికి 7th పిఆర్‌సీని అమలు అయ్యేటట్లుగా ఉత్తర్వులను జారీ చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడం జరిగింది)

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):–** అధ్యక్షా, రాష్ట్రంలో 3,989 మినీ అంగన్ వాడీ కేంద్రాలున్నాయి. 2007వ సంవత్సరంలో ఏర్పాటు చేయబడిన ఈ అంగన్‌వాడీ కేంద్రాలు 500 జనాభా కంటే తక్కువగా ఉన్న ప్రాంతాలలో వీటిని ప్రారంభిస్తారు. ఇక్కడ ఉండే మినీ అంగన్ వాడీ కేంద్రాల్లో పనిచేసే వారు పూర్తిగా అంగన్ వాడీ కేంద్రంలో అన్ని బాధ్యతలను నిర్వహిస్తూ ఆయా లేకుండా మొత్తం పనులను వీరే నిర్వహిస్తున్నారు. కానీ వీరిని టీచర్స్‌గా గుర్తించడం లేదు. ఆ జీతాలను కూడా ఇవ్వడం లేదు. మినీ అంగన్‌వాడీలో టీచర్, ఆయా బాధ్యతలను ఒక్కరే తీసుకున్నా కూడా వీరిని టీచర్స్‌గా గుర్తించకపోవడం వల్ల వారి జీతం ఇంకా రూ.6,000లుగానే ఉంది. వారి యొక్క వేతనాలను రూ.6,000 నుండి 10,000లకు పెంచాలని, వాటిని రెగ్యులర్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చాలని మరియు అంగన్ వాడీ టీచర్స్‌కు ఇచ్చే సదుపాయాలను వీరికి కూడా కల్పించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడం జరిగింది)

**మిస్టర్ ఛైర్మన్:–** టీ విరామం కొరకు సభను 15 నిమిషాల పాటు వాయిదా వేయడమైంది.

(టీ విరామం కొరకు సభ ఉదయం 11.35 గంటలకు వాయిదా పడింది.)

12.20 మ. AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.23 PM

(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

**GOVERNMENT BILLS:**

L.A.Bill No.1 of 2018:

MR. CHAIRMAN:- I request the Deputy Chief Minister (Revenue) to move the Motion for taking into consideration the Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018.

SRI MOHAMMED MAHAMOOD ALI, DEPUTY CHIEF MINISTER (REVENUE):- Chairman Sir, I beg to move:

"That the Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018 be taken into consideration".

MR. CHAIRMAN:- Motion moved. Now, I request the Deputy Chief Minister (Revenue) to explain the salient features of the Bill.

SRI MOHAMMED MAHAMOOD ALI, DEPUTY CHIEF MINISTER (REVENUE):- The Telangana Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 (Act No. 9 of 1977) was enacted with effect from 29.01.1977 to check the illegal and unauthorized transfer of assigned lands.

However, as the landless poor persons, who have purchased the assigned lands for valuable consideration and in good faith will lose the lands and become landless, if the provisions of the Act are strictly implemented. The Government having examined the issue on humanitarian grounds, amended the Act as to regularize the purchases made by the landless poor in good faith by reassigning the lands to him/her with usual terms and conditions of assignment, in respect of purchases made on or before 29-01-2007.

During the Land Records Updation Programme, it has been noticed that considerable extent of Government land assigned to landless poor persons is in the possession of third party. The Government is of the view that it would be appropriate to undertake reassignment of assigned lands (other than those lands/area as may be notified by the Government from time to time in public interest and for public purpose), in favour third party eligible occupants i.e., who purchased the land in good faith and for valuable consideration on or before 31.12.2017 subject to the condition that he/she is landless poor person and is in occupation of the land by using the said land for the purpose of agriculture or house site, as on the date of taking possession by eviction, so that eligible occupants get ownership rights, by extending the cut-off date from 29.01.2007 as stipulated under Section 4(1)(b) of the Act, to 31.12.2017.

To achieve the above objective, the Government has decided to amend Section 4 of the Telangana Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 suitably. Chairman Sir, this Bill seeks to give effect to the above decision.

MR. CHAIRMAN:- Now, the discussion on consideration of the Bill.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు:–** అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ)గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఏదైతే ఉందో అది చాలా వరకు మంచిదనే భావిస్తున్నప్పటికీ, సాధారణంగా ఈ అసైన్డ్ భూములు వెనుకబడిన వర్గాలకు, బీద ప్రజలకు వ్యవసాయం లేదా ఇళ్లను నిర్మించుకునే ఉద్దేశంతో కేటాయించబడి ఉంటాయి. అయితే తదనంతర కాలంలో వారు ఆ భూములను అమ్ముకోవడం జరిగింది. దాని వలన ఈ అసైన్డ్ భూములలో కొన్ని లిటిగేషన్స్ ఏర్పడినాయి. ఈ సందర్భంలో నేను ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకునిరాదలచాను.

ఈ చట్టంలో పొందుపరిచిన ప్రొవిజన్స్ ప్రకారం హెచ్ఎండిఎ పరిధిలో ఉన్న భూములకు సంబంధించి చాలా క్రయవిక్రయాలు జరిగాయి. అవి అన్నీ కూడా చాలా విలువైన, ప్రైమ్ ల్యాండ్స్. ఈ విధంగా కొనుగోలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. ఈ చట్టం ఎంత వరకు వారికి వర్తిస్తుంది? రెండవది ఈ చట్టం గిరిజనులకు ఎంత వంటుకు ఉపయోగపడుతుందో చెప్పవలసిందిగా కోరుతున్నాను. బినామీ ట్రాన్సాక్షన్స్ కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. వాటిని ఏ విధంగా ఆపగలుగుతారు? ఈ చట్టంలో అటువంటి అంశాలను పొందుపరిచే అవకాశం ఉన్నదా అనే అంశాన్ని పరిశీలించవలసిందిగా గౌరవ ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖను కోరుతున్నాను. ఈ బిల్లును మేము స్వాగతిస్తున్నాము.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب ہم اس بل کی تائید کرتے ہیں مگر ایک مسئلہ ہے کہ ہاوز کمیٹی تشکیل دی گئی تھی جس میں assigned land کے بارے میں اس کی رپورٹ بھی آئے گی۔ اس سے ہٹ کر دوسرے مسئلہ ہے G.O.No 58 کے تحت 125 sq.ft اگر حکومت کی زمین ہے وہ کسی کے قبضہ میں ہے اگر وہاں پر رہائشی قبضہ ہے تو اس کو مفت دینے کی اسکیم تھی۔ اس کے تحت G.O.No 58 جاری کیا گیا تھا۔ اس میں 2 لاکھ روپے income ceiling رکھی گئی تھی G.O.No 58 کے تحت شہر میں کئی ہزار لوگوں نے درخواستیں دیں۔ درخواستیں دینے کے بعد ریونیو ڈپارٹمنٹ، ایم آر او اور ریونیو انسپکٹر معائنہ کرنے کے بعد certified کرے کہ یہ لوگ BPL میں نہیں آتے۔ ان کی آمدنی 2 لاکھ سے زیادہ ہے اگر زمین کا حصہ 50 سے 80 گز ہے تو وہ لوگ دومنزلہ، تین منزلہ، گھر بنائے ہیں۔ لہذا یہ لوگ eligible نہیں ہیں۔ اس کے بعد حکومت نے G.O.No 58 میں ترمیم کر کے آپ کو 10% market value دے کر لینے کو کہا گیا تھا۔ اس سے ہزاروں لوگوں کو تکلیف ہو رہی ہے۔ جب مسئلہ اٹھا تھا پچھلے اسمبلی سیشن میں تو سی ایم صاحب نے اعلان کیا تھا کہ G.O.No 58 کے تحت سب کو مفت زمین دیجائے گی irrespective of their income, irrespective deplete area of the buildings. جو بھی construction ہے اس کے حساب سے۔ صاحب اس کا ابھی تک جی او نہیں نکلا ہے۔ میں ڈپٹی سی ایم صاحب سے اس جی او کی جلد از جلد اجرائی کی گزارش کرتا ہوں۔

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, ఇది అసైన్డ్ భూములకు సంబంధించిన అంశము. ప్రభుత్వం ఎంతో ఉదారంగా, మంచి ఆలోచనతో, సముచిత నిర్ణయంతో ప్రతిపాదించిన ఈ చట్ట సవరణను మేము స్వాగతిస్తున్నాము.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! ریاست کی دوسری سرکاری زبان اردو میں اپنی بات کہوں گا۔ ہم اس بل کا welcome کرتے ہیں۔ اس میں دو، تین clarifications منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں کہ صاحب اس میں ایک بات ٹھیک ہے جو بھی گورنمنٹ private یا پھر aided اسکولس ہیں State syllabus follow کر رہے ہیں ان کے لئے تلگو I to X class compulsory کی جا رہی ہے یہ ٹھیک بات ہے۔ اور اس کے ساتھ ساتھ دوسرے syllabus follow کر رہے ہیں جیسا IB, ICSC, Cambridge, CBSC ہے اس کے لئے آپ کو stages میں gradually لا رہے ہیں وہ بھی بہت اچھی چیز ہے۔ اس میں ایک تجویز پیش کرنا چاہتا ہوں کہ جب آپ Act کے تحت rules بنائیں گے اس میں دو تین چیزیں ہونا چاہئے۔ ایک جو بھی syllabus ہے۔ تلگو میڈیم کا جو syllabus ہے اس کو compulsory دوسروں کے لئے کر رہے ہیں۔ انگریزی یا دوسرے میڈیم کے لئے less comprehensive رہنا چاہئے۔ اور دوسری چیز یہ کہ ان کا evaluation جو کریں گے اس کے بھی norms relax کرنا چاہئے۔ اور تیسرا یہ ہے کہ صاحب جیسا X class میں تلگو کے لئے 20 passing marks مقرر ہیں۔ اب وہ دوسرے کلاسس کیلئے compulsory ہو رہی ہے۔ State syllabus میں بھی جہاں پر بھی ہو رہی ہے صاحب وہاں پر دوسرے subjects کی بہ نسبت marks کم رکھیں تو بہتر ہوگا۔ اس کے علاوہ Environmental Study اور private اسکولس میں value education, Moral Science کا نظم ہے۔ اس کو پڑھتے ہیں اور اس کا test لیتے ہیں اور اس کے marks دئے جاتے ہیں۔ مگر Memo of marks میں اس کے نشانات کو include نہیں کیا جاتا۔ اس طریقہ سے آپ compulsory کر رہے ہیں شروع میں بچوں کو دقت پیش آئے گی۔ آپ اگر دو تین سال کے لئے ان سے test لیتے ہیں ان کو test pass کرنا پڑے گا اس کے میمورنڈم آف مارکس میں دو تین سال کے لئے شامل کرنے سے استثنٰی دیں یعنی سہولت دیں کیوں کہ ان کا جو performance رہے گا over all effect نہیں ہوگا۔ یہ چند باتیں تھیں اور صاحب جب rules frame کر رہے ہیں' آپ نے کہا ہے کہ انگلش، تلگو اور دوسرے میڈیمس کا۔ اردو میڈیم کا جہاں تک معاملہ ہے اس میں تین زبان پڑھنا ہے مادری زبان کے ساتھ تو تیسری زبان کسی کی اردو ہے ان کے لئے آپ یہ کیجئے صاحب کہ CBSC جیسے Cambridge, ICSC, IB, اسکولس میں کوئی بچہ تیسری زبان اردو پڑھنا چاہتا ہے تو ان کے لئے ٹیچرس رہنا چاہئے ان کو پڑھنے کی سہولت ہونا چاہئے اس کے ساتھ بل کو welcome کرتا ہوں اور بل بہت اچھا ہے ہم اس کی پوری

صاحب نے اس کی گذارش کی۔ انشاءاللہ ضرور جلد سے جلد غور کر کے اس کا حل نکالا جائے گا۔

MR. CHAIRMAN:- The question is:

"That the Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR. CHAIRMAN:- The question is:

"That the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI MOHAMMED MAHAMOOD ALI, DEPUTY CHIEF MINISTER (REVENUE):- I beg to move:

"That the Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018 be passed"

CHAIRMAN:- Motion moved. The question is:

"That the Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

L.A.Bill No.2 of 2018:

MR. CHAIRMAN:- I request the Minister for Medical and Health to move the Motion for taking into consideration the Telangana Medical Practitioners Registration (Amendment) Bill, 2018.

DR.C.LAXMA REDDY (MINISTER FOR MEDICAL AND HEALTH):- Chairman Sir, I beg to move:

"That the Telangana Medical Practitioners Registration (Amendment) Bill, 2018 be taken into consideration".

MR. CHAIRMAN:- Motion moved. I request the Minister for Medical and Health to explain the salient features of the Bill.

**డా. సి. లక్ష్మారెడ్డిః–** అధ్యక్షా, తెలంగాణ వైద్య వృత్తి దారుల రిజిస్ట్రేషన్ చట్టం 1968 లోని నిబంధనల ప్రకారంగా ఎంబిబిఎస్, పిజి కోర్సులకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. గతంలో సకాలంలో డాక్టర్ల రిక్రూట్‌మెంటు చేయకపోవడం వల్ల స్పెషలైజ్డ్ డాక్టర్ల కొరత ఏర్పడింది. ఈ చట్టానికి 2013లో సవరణ చేయడం జరిగింది. దీని ద్వారా ఒక సంవత్సరం నిర్బంధ ప్రభుత్వ వైద్య సేవలు చేయాలన్న నిబంధన పొందుపరిచారు.

పైన పేర్కొన్న నిబంధన ప్రకారం 1400 మంది పి.జి. డాక్టర్లు తమ సేవలను వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో అందజేయడం జరుగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బోధన మరియు బోధనేతర ఆసుపత్రులలో అన్ని స్పెషలైజేషన్లకి సంబంధించి 2673 మంది డాక్టర్లను డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా నియమించుకోవడానికి అనుమతించడం జరిగింది. భర్తీ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. ఈ కారణంగా స్పెషలైజ్డ్ డాక్టర్ల కొరత తీరుతుంది కాబట్టి ఈ నిబంధన తొలగించడానికి సవరణ బిల్లు ప్రతిపాదించడమైనది.

MR. CHAIRMAN:- Now, discussion on consideration of the bill.

**శ్రీ ఎన్. రామచంద్ర రావుః–** అధ్యక్షా, ఈ బిల్లు తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వారి రిజల్యూషన్ ఆధారంగా చేయడం జరిగింది. అయితే 1400 మంది డాక్టర్లు ఈ పోస్టులలో పనిచేస్తున్నట్లు చెప్పారు. అయితే అంతకుముందు నియమించబడిన డాక్టర్లకు ఇంకొక ఆరు నెలల సమయం ఉంది. ఇప్పుడు ఈ కొత్త చట్టం వెంటనే అమలు పరిచినట్లయితే, వారికంటే ముందు జూనియర్ డాక్టర్లకు రిజిస్ట్రేషన్ జరుగుతుంది. దాని వలన ముందు నియమించబడిన డాక్టర్లు సీనియారిటీ కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి దీనిని మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. పక్క రాష్ట్రంలో కూడా జూనియర్ డాక్టర్లతో ప్రభుత్వం ఒక ఒప్పందం చేసుకున్నది. మన దగ్గర కూడా అటువంటి ప్రయత్నం చేస్తే, ఎవరైతే ఇంతకుముందే కంపల్సరీ సర్వీసులో ఉన్నారో వాళ్ల సీనియారిటీ పోకుండా చూడాలని కోరుతూ, ఈ బిల్లుని స్వాగతిస్తున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب ہماری پارٹی کی
طرف سے اس بل کی تائید کرتے ہیں اور 2016ء میں MBBS Graduates ہیں ان کو exempt کر دیا گیا تھا
PG کے لئے رکھنے سے کچھ فائدہ نہیں تھا۔ اور دوسری چیز یہ ہے کہ ان پر training کا لزوم عائد کرنے کی وجہ سے جو
گورنمنٹ میں پوسٹ خالی ہوئے تھے۔ ان پوسٹوں کو پر نہیں کیا جا سکا تھا۔ اس بل کو ہم welcome کرتے ہیں جیسا کہ
concerns بتائے ہیں بی جے پی کے ممبر نے اس concerns کو address کرتے ہوئے اگر rules
frame کئے گئے تو بہتر ہوگا۔

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావుః–** అధ్యక్షా, తెలంగాణ మెడికల్ ప్రాక్టీషనర్స్ చట్టం 1968 పాత బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశమేమిటంటే ఎవరైతే కొత్తగా వైద్య కోర్సుని పూర్తి చేస్తారో వారికి ప్రాక్టీసు కొరకు కంపల్సరీగా రూరల్ ప్రాక్టీసు చెయ్యాలని ఉద్దేశింపబడి ఉంది. కానీ, ఈ రోజు ప్రైవేట్ రంగంలో అనేక మెడికల్ కాలేజీలు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్‌కి సంబంధించి ఉన్నాయి. ఈ ప్రైవేట్ వాళ్ల దగ్గర సరైన ఆసుపత్రిగాని, సరైన సదుపాయాలు గాని లేవు. అలాంటి స్టూడెంట్స్‌కి ఈ కంపల్సరీ రూరల్ సర్వీసు దగ్గర నేర్చుకోవడానికి అవకాశం ఉండేది. రూరల్ ప్రాక్టీసు చేసినప్పుడు వారికి వివిధ రకాల జబ్బులు, వాటి చికిత్సల గురించి అవగాహన ఏర్పడుతుంది. కాని ఈ సవరణ ద్వారా ఆ అవకాశం కూడా పోయినట్లవుతుంది. మరి అలాంటి ప్రైవేటు కాలేజీల నుండి వచ్చిన మెడికల్ స్టూడెంట్స్‌కి ఏ విధమైన అనుభవం ఉంటుంది? వాళ్లకి ఆ రకంగా నేర్చుకునే అవకాశం ఉంటే బాగుంటుంది. ప్రభుత్వం బహుశా ఆ కోణంలో కూడా ఆలోచన చేసి ఉండొచ్చు. ఇది మంచి బిల్లు అనుకుంటున్నాను. నేను చెప్పిన కోణంలో కూడా ఆలోచించవలసిందిగా గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిని కోరుతున్నాను.

ప్రైవేట్ మెడికల్ కాలేజీల నుండి వచ్చిన వారికి చాలా తక్కువ అనుభవం ఉంటుంది. టీచింగ్ ఆసుపత్రుల విషయానికి వస్తే మంచి మంచి ఆసుపత్రులు ఉంటాయి. కాని ప్రైవేటు ఆసుపత్రులలో ప్రాక్టీసు ఉండదు. కేవలం పేరు మాత్రమే ఉంటుంది. అందువల్ల quality of Doctors సంఖ్య తగ్గిపోతుందేమోనన్న భయం ఉంది. దీని గురించి దయచేసి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

12.40 మ.

**డా.ఆర్. భూపతి రెడ్డిః–** సార్, చాలా రోజుల నుంచి పెండింగున్న అంశం ఇది. చాలా మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ నాతో మాట్లాడడం జరిగింది. ప్రతి సంవత్సరం 1400 పోస్ట్ గ్రాడ్యుయేట్స్ వారి కోర్సు పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు. వాళ్ల లక్ష్యం ఏమంటే తదుపరి సూపర్ స్పెషాలిటీలో ఎంటర్ కావాలని ఉంటుంది. గతంలో ఉన్న రూలు ప్రకారం పి.జి. తర్వాత ఒక సంవత్సరం గవర్నమెంటు సర్వీసు/రూరల్ సర్వీసు చేయాలన్నపుడు వాళ్లు సూపర్ స్పెషాలిటీకి ఎగ్జామ్ రాయాలంటే ఒక సంవత్సరం వృధా అయ్యేది. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ సవరణ చాలా మంచిది. It is a good step and I welcome this Bill.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజక వర్గం)ః–** అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును స్వాగతిస్తున్నాను. మెడిసిన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత వాళ్లు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి సర్వీసు చేయాలన్నపుడు కొన్ని ఇబ్బందులు వస్తాయి. భూపతిరెడ్డి గారు చెప్పినట్లుగా చాలా విజ్ఞప్తులు వచ్చిన తర్వాత, ప్రభుత్వం వాటిని పరిశీలించి ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. దీన్ని మేము స్వాగతిస్తున్నాం.

**డా. సి. లక్ష్మారెడ్డిః–** అధ్యక్షా, మెజారిటీ సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలపడం జరిగింది. అయితే ఒక రెండు చిన్న చిన్న క్లారిఫికేషన్స్ అడిగారు. రామచంద్రరావు ప్రస్తావించిన సమస్యను మేము ఆల్‌రెడీ అడ్రస్ చేశాం, వాళ్లకి రిజిస్ట్రేషన్ సమస్య లేకుండా, వాళ్లు ఏ రోజైతే పాస్ అయ్యారో ఆ డేటు నుంచే రిజిస్ట్రేషన్ వర్తిస్తుంది. ఆల్‌రెడీ సర్వీసులో ఉన్నారు కాబట్టి, కొత్త నియామకం జరిపేంత వరకు కొన్ని రోజులు వీళ్ల సేవలను వినియోగించుకోవడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో స్పెషలైజేషన్ డాక్టర్స్ దొరకడం లేదనే ఉద్దేశ్యంతో గతంలో ఆ నిబంధన పెట్టడం జరిగింది. ఇప్పుడు ఆ అవసరం లేదు కాబట్టి ఈ బిల్లు ద్వారా సవరణ తీసుకొస్తున్నాం.

**MR. CHAIRMAN:-** The question is:

"That Telangana Medical Practitioners Registration (Amendment) Bill, 2018 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

**MR. CHAIRMAN:-** The question is:

"That the Clause 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and the Clause 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**DR. C. LAXMA REDDY:-** I beg to move:

"That the Telangana Medical Practitioners Registration (Amendment) Bill, 2018 be passed"

**CHAIRMAN:-** Motion moved. The question is:

"That the Telangana Medical Practitioners Registration (Amendment) Bill, 2018 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

L.A.Bill No.6 of 2018:

**MR. CHAIRMAN:-** I request the Deputy Chief Minister (Education) to move the Motion for taking into consideration the Telangana (Compulsory Teaching and Learning of Telugu in Schools) Bill, 2018.

**SRI KADIYAM SRIHARI, DEPUTY CHIEF MINISTER (REVENUE)**:- Chairman Sir, I beg to move:

"That the Telangana (Compulsory Teaching and Learning of Telugu in Schools) Bill, 2018 be taken into consideration"

**మిస్టర్ ఛైర్మన్:-** బిల్లు యొక్క ముఖ్యోద్దేశ్యాలను వివరించవలసిందిగా గౌరవ డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో తెలుగు భాషకు పట్టం కట్టాలని, తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకునిరావాలని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మరియు ఇతర మాధ్యమాలలో చదువుతున్న విద్యార్థులందరూ కూడా విధిగా తెలుగు భాషను నేర్చుకోవాలి, చదువుకోవాలనే ఒక సంకల్పంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. తెలుగు భాష రోజురోజుకు పాఠశాలల్లో కుమురుగవుతున్న పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన విద్యార్థులు, తెలుగు కుటుంబాలలో పుట్టిన విద్యార్థులు కూడా తెలుగుకు దూరం అవుతున్న పరిస్థితుల్లో, తెలుగు భాషను తప్పకుండా నేర్చుకోవాలి, చదువుకోవాలనే ఆలోచనతో ఈ బిల్లు తీసుకొచ్చాం.

ఈరోజు తెలుగు భాషను విధిగా నేర్చుకోవడం ద్వారా, బోధించడం ద్వారా ఇతర భాషలకు ఎక్కడా కూడా ఏ రకమైన ఇబ్బందులు కలగకుండా, ఇతర మాతృభాషలు గల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. ప్రధానంగా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలు కానీ, ఎయిడెడ్ పాఠశాలలు కానీ, తెలుగు మీడియంలో ఏవైతే పాఠశాలలున్నాయో వాటిల్లో ఇప్పటికే ఫస్ట్ ల్యాంగ్వేజ్‌గా తెలుగు, సెకండ్ ల్యాంగ్వేజ్‌గా ఇంగ్లీష్‌ను విద్యార్థులు నేర్చుకుంటున్నారు. ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌లో స్టేట్ సిలబస్‌ను ఫాలో అవుతున్న పాఠశాలల్లో కూడా ఫస్ట్ ల్యాంగ్వేజ్‌గా తెలుగు, సెకండ్ ల్యాంగ్వేజ్‌గా ఇంగ్లీష్ నేర్చుకుంటున్నారు. కాకపోతే ఇంగ్లీష్ మీడియంతో నడుస్తున్న ప్రైవేటు స్కూల్స్‌లో, అదే విధంగా సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, ఇతర సెంట్రల్ సిలబస్‌తో నడుస్తున్న పాఠశాలల్లో మాత్రం విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకుంటూ, ఇతర భాషలు, మాతృభాషను నేర్చుకుంటున్నారు. అక్కడ ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తెలుగును ఒక సబ్జెక్టుగా 2018-19 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయబోతున్నాం. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు ఫస్ట్ ల్యాంగ్వేజ్‌గా చదువుకుంటారు, సెకండ్ ల్యాంగ్వేజ్‌గా ఇంగ్లీష్ చదువుకుంటారు, థర్డ్ ల్యాంగ్వేజ్‌గా వాళ్ల మాతృభాష నేర్చుకునే అవకాశాన్ని ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది. తర్వాత ఆరు నుంచి పదో తరగతి వరకు హైస్కూల్స్‌లో త్రిభాషా సూత్రం అమలులో ఉంది. కాబట్టి మన స్టేట్ సిలబస్‌తో పని చేస్తున్న తెలుగు మీడియం స్కూల్స్‌లో ఫస్ట్ ల్యాంగ్వేజ్‌గా తెలుగు చదువుకుంటారు. సెకండ్ ల్యాంగ్వేజ్ క్రింద హిందీ కానీ, ఉర్దూ కానీ, సంస్కృతం కానీ, తమిళం కానీ, కన్నడ కానీ, బెంగాళీ కానీ నేర్చుకుంటారు. థర్డ్ ల్యాంగ్వేజ్ క్రింద ఇంగ్లీష్ నేర్చుకుంటారు.

అదే విధంగా స్టేట్ సిలబస్‌తో పని చేస్తున్న ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌లో కూడా త్రిభాషా సూత్రాన్ని పాటిస్తున్నారు. సెంట్రల్ సిలబస్‌తో పని చేస్తున్న ప్రైవేటు స్కూల్స్, సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, ఐబి సిలబస్ స్కూల్స్ ఏవైతే ఉన్నాయో అక్కడ విద్యార్థులు తెలుగును నేర్చుకోవడం లేదు. ఆరు నుంచి పదో తరగతి వరకు తెలుగును ఒక సబ్జెక్టుగా, ఇంగ్లీష్‌ను ఒక సబ్జెక్టుగా, వాళ్ల మాతృభాషను మరొక సబ్జెక్టుగా చేస్తూ, మూడు భాషలు నేర్చుకునే విధంగా సెంట్రల్ సిలబస్‌తో నడుస్తున్న స్కూల్స్‌లో మనం అవకాశం కల్పించడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే, మన తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న పాఠశాలల్లో, అది తెలుగు మీడియం కానీ, ఇంగ్లీషు మీడియం కానీ, అదర్ మీడియమ్స్ అంటే తమిళ మీడియం, ఉర్దూ మీడియం, కన్నడ మీడియం, బెంగాళీ మీడియం, మరాఠీ మీడియం కానీ డిఫరెంట్ మేనేజ్‌మెంట్ల క్రింద పని చేస్తున్న పాఠశాలలు, గవర్నమెంటు కానీ ప్రైవేటు కానీ, స్టేట్ అండ్ సెంట్రల్ సిలబస్‌తో నడుస్తున్న అన్ని పాఠశాలల్లో తెలుగును ఒక సబ్జెక్టుగా ప్రవేశ పెడుతున్నాం.

ఆరు నుంచి పదో తరగతి వరకు సెంట్రల్ సిలబస్‌తో పని చేస్తున్న స్కూల్స్ ఏవైతే ఉన్నాయో అక్కడ ఆరో తరగతిలోనే 2018-19 విద్యాసంవత్సరంలో తెలుగు భాషను ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టడం జరుగుతోంది. ఆరో తరగతికి సంబంధించిన పుస్తకం మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత ఏడు, ఆ మరుసటి సంవత్సరం ఎనిమిది. ఈ రకంగా ప్రతి సంవత్సరం ఒక తరగతికి తెలుగును అమలు చేస్తూ పోతాం. అప్పుడు ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా వాళ్ల మాతృభాషను కూడా నేర్చుకోవడానికి

అవకాశం కల్పిస్తూ, కమ్మనైన తెలుగు భాషను కూడా నేర్చుకోవాలని, అమ్మ ఒడి పలుకుల భాష – బడి పలుకుల భాష కావాలనే ఉద్దేశ్యంతో, మన తెలుగు భాషను మన విద్యార్థులు నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఈ బిల్లును తీసుకొచ్చారు.

తెలుగు భాషకు పట్టం కట్టాలని మన హైదరాబాదు మహానగరంలో ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించుకున్నాం. ప్రపంచం నలుమూలల నుంచీ తెలుగు ప్రజలు, తెలుగు భాషాభిమానులు ఆ మహాసభలకు వచ్చారు. తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా మంచి అవకాశం మనకి కలిగింది. ఆ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు – తెలుగు భాషను ఈ రాష్ట్రంలో విధిగా నేర్చుకోవాలని, తెలుగును ఒక కంపల్సరీ సబ్జెక్టుగా చేస్తామని ఏదైతే విధానపరమైన ప్రకటన చేశారో దానికి అనుగుణంగా ఈ బిల్లు తీసుకొచ్చాం. దీనిని ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

**శ్రీ ఎన్. రామచంద్రరావు:–** అధ్యక్షా, తెలుగు భాషను విధిగా అన్ని పాఠశాలలో ఒక సబ్జెక్టుగా బోధించాలని, నేర్చుకోవాలని ఏదైతే బిల్లు తీసుకొచ్చారో దానికి నేను మద్దతు తెలుపుతూ, స్వాగతిస్తున్నాను. తెలుగుకు సంబంధించి ఈ సందర్భంగా నా వ్యక్తిగతమైన విషయం చెప్పాలని ఉంది. నేను చాలా ఆలస్యంగా తెలుగు నేర్చుకోవడం జరిగింది. నేను గతంలో ఉమ్మడి బీహార్ రాష్ట్రంలో ఉన్న జార్ఖండులో కేంద్రీయ విద్యాలయంలో చదువుకున్నాను. తెలుగు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నా ఆ స్కూల్లో బోధించే వాళ్లు లేరు. తెలుగును సరైన పద్ధతిలో నేర్చుకోలేకపోయాం. ఇప్పటికీ కూడా మనసులో ఆ భావన ఉంది. మంచి తెలుగు మాట్లాడాలని నేను ఇప్పుడు కసిగా నేర్చుకుంటున్నాను. అయితే ఈ సందర్భంగా చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను. నాన్ తెలుగు స్పీకింగ్ వాళ్లకి తెలుగును ప్రవేశ పెడుతున్నాం. ఆరు నుంచి పదో తరగతి వరకు ఈ తెలుగు సబ్జెక్టు వాళ్లకుంటుంది కాబట్టి, రేపు నాన్ తెలుగు స్పీకింగ్ విద్యార్థులు తెలుగు పరీక్ష రాసినప్పుడు, మిగతా వాళ్లకంటె తక్కువ మార్కులు స్కోరు చేసే అవకాశం ఉంది. అటువంటప్పుడు వాళ్లను అకాడమిక్‌గా ఎలా ప్రొటెక్ట్ చేస్తారో చెప్పాలని కోరుతూ, ఈ బిల్లును నేను స్వాగతిస్తున్నాను.

**శ్రీ టి. భానుప్రసాద రావు:–** అధ్యక్షా, ఇదొక మంచి ఉద్దేశ్యంతో తీసుకొచ్చిన బిల్లు. తెలుగు భాషను రాబోవు తరాలు మరచిపోకుండా ఉండడానికి పూర్తి స్థాయిలో ఇది ఉపయోగపడుతుంది. కావున నేను ఈ బిల్లును సంపూర్ణంగా సమర్థిస్తున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! ریاست کی دوسری سرکاری زبان اردو میں اپنی بات کہوں گا۔ ہم اس بل کا welcome کرتے ہیں۔ اس میں دو، تین clarifications منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں کہ صاحب اس میں ایک بات ٹھیک ہے جو بھی گورنمنٹ private یا پھر aided اسکولس ہیں State syllabus follow کر رہے ہیں ان کے لئے تلگو I to X class compulsary کی جا رہی ہے یہ ٹھیک بات ہے۔ اور اس کے ساتھ ساتھ دوسرے syllabus follow کر رہے ہیں جیسا IB, ICSC, Cambridge, CBSC ہے اس کے لئے آپ کو stages میں gradually لا رہے ہیں وہ بھی بہت اچھی چیز ہے۔ اس میں ایک تجویز پیش کرنا چاہتا ہوں کہ جب آپ Act کے تحت rules بنائیں گے اس میں دو تین چیزیں ہونا چاہئے۔ ایک جو بھی syllabus ہے۔ تلگو میڈیم کا جو syllabus ہے اس کو less compulsory دوسروں کے لئے کر رہے ہیں۔ انگریزی یا دوسرے میڈیم کے لئے comprehensive رہنا چاہئے۔ اور دوسری چیز یہ کہ ان کا evaluation جو کریں گے اس کے بھی norms relax کرنا چاہئے۔ اور تیسرا یہ ہے کہ صاحب جیسا X class میں تلگو کے لئے 20 passing marks مقرر ہیں۔ اب وہ دوسرے کلاس کیلئے compulsory ہو رہی ہے۔ State syllabus میں بھی جہاں پڑھی ہو رہی ہے صاحب وہاں پر دوسرے subjects کی بہ نسبت marks کم رکھیں تو بہتر ہوگا۔ اس کے علاوہ Environmental Study اور private اسکولس میں Moral Science, value education کا نظم ہے۔ اس کو پڑھتے ہیں اور اس کا test لیتے ہیں اور اس کے marks دئے جاتے ہیں۔ مگر Memo of marks میں اس کے نشانات کو include نہیں کیا جاتا۔ اس طریقہ سے آپ compulsory کر رہے ہیں شروع میں بچوں کو دقت پیش آئے گی۔ آپ اگر دو تین سال کے لئے ان سے test لیتے ہیں ان کو test pass کرنا پڑے گا اس کے میمورنڈم آف مارکس میں دو تین سال کے لئے شامل کرنے سے استثنٰی دیں یعنی سہولت دیں کیوں کہ ان کا جو performance رہے گا over all effect نہیں ہوگا۔ یہ چند باتیں تھیں اور صاحب جب rules frame کر رہے ہیں آپ نے کہا ہے کہ انگلش، تلگو اور دوسرے میڈیمس کا۔ اردو میڈیم کا جہاں تک معاملہ ہے اس میں تین زبان پڑھنا ہے مادری زبان کے ساتھ تو تیسری زبان کسی کی اردو ہے ان کے لئے آپ یہ کیجئے صاحب کہ CBSC, Cambridge, ICSC, IB, جیسے اسکولس میں کوئی بچہ تیسری زبان اردو پڑھنا چاہتا ہے تو ان کے لئے ٹیچرس رہنا چاہئے ان کو پڑھنے کی سہولت ہونا چاہئے اس کے ساتھ بل کو welcome کرتا ہوں اور بل بہت اچھا ہے ہم اس کی پوری تائید کرتے ہیں۔

**శ్రీ పురాణం సతీష్ కుమార్ (స్థానికసంస్థలు - ఆదిలాబాద్):-** అధ్యక్షా, దేశ భాషలందు తెలుగు లెస్స అనే నినాదం - నినాదంగానే మిగిలిపోకుండా, దాన్ని విధానంగా మార్చేందుకు ఈ బిల్లును తీసుకురావడం చాలా సంతోషం. ఈ బిల్లును సంపూర్ణంగా స్వాగతిస్తున్నాను. ఎందుకంటే రాబోవు రోజుల్లో తెలుగు కనుమరుగైతే మన సమాజం మారే పరిస్థితి ఉంది. ఇప్పటికే పిల్లలను వరి పొలానికి తీసుకుపోతే దాన్ని చూసి బియ్యం చెట్లని అంటున్నారు. ఆ పరిస్థితి రాకుండా తెలుగును కంపల్సరీగా ఒక సబ్జెక్టుగా బోధించాలని చెబుతూ తీసుకొచ్చిన ఈ బిల్లును స్వాగతిస్తున్నాను. పోటీ పరీక్షలను తెలుగు భాషలో రాసేవారికి ప్రోత్సాహకరంగా ఉండే విధంగా ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తూ ఈ బిల్లును స్వాగతిస్తున్నాను.

**డా. మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి (నామినేటెడ్):-** అధ్యక్షా, తెలుగు భాషను పాఠశాలల్లో తప్పనిసరి చేయడం చాలా సంతోషం, నేను ఈ బిల్లును స్వాగతిస్తున్నాను. అయితే ఇక్కడ చిన్న అనుమానం వస్తోంది. చిన్నపిల్లలు రెండు, మూడు భాషలు నేర్చుకుంటారా? అనే అనుమానం వస్తోంది. రీసెర్చ్ ఫైండింగ్స్ చెబుతున్నదేమంటే- పది నుండి పన్నెండు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు చాలా సులభంగా రెండు, మూడు భాషలు నేర్చుకుంటారని. ఆవిధంగా ఫైండింగ్స్ ఉన్నాయి. కాబట్టి పిల్లలకు ఏమైనా కష్టమవుతుందేమోనని ఏ కోశానా ఆలోచించవలసిన అవసరం లేదు. తప్పకుండా దీన్ని ఆహ్వానించవలసిన అవసరం ఉంది కాబట్టి నేను దీన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను.

**శ్రీ నారదాసు లక్ష్మణరావు (స్థానికసంస్థలు - కరీంనగర్):-** అధ్యక్షా, దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని ఒక ఆంగ్ల రచయిత పేర్కొన్నారు. తెలుగు భాష నా జీవిత విధానాన్నే మార్చి వేసిందని మన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు మొన్న ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా పేర్కొన్నారు. దీన్ని బట్టి తెలుగు భాష యొక్క ప్రాధాన్యత, దాన్ని నేర్చుకోవలసిన అవసరం ఎంత ఉందో మనకు అర్థమవుతుంది.

కమ్మనైన అమ్మ భాష తెలుగు భాష, తెలుగు భాషలోనే మన నేటివిటి- అంటే మన భౌగోళిక అంశాలు, మన సంస్కృతి, సంప్రదాయాలు సమగ్రంగా ఉండే అవకాశం ఉంది కనుక ఈ తెలుగు భాషను విధిగా ఒకటి నుంచి పన్నెండో తరగతి వరకు ఒక సబ్జెక్టుగా నేర్చుకోవాలని ఈ బిల్లును తీసుకరావడం ఒక గొప్ప, సముచితమైన నిర్ణయమని నేను భావిస్తున్నాను.

గతంలో ప్రభుత్వాలు ఎన్ని మాట్లాడినా, ఇటువంటి నిర్ణయం తీసుకోలేకపోయాయి. ఇప్పుడు ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఒకటి నుంచి పన్నెండో తరగతి వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అన్ని మాధ్యమాల వాళ్ళ, అన్ని రకాల సిలబస్‌ల వాళ్ళు నేర్చుకోవాలని ఈ బిల్లు తీసుకునిరావడం చాలా ఆహ్వానించదగ్గ, సంతోషకరమైన విషయం. నేను దీనికి హృదయ పూర్వకంగా స్వాగతం చెబుతున్నాను. చట్టం తీసుకరావడానికే పరిమితం కాకుండా దీన్ని సమగ్రంగా అమలు చేయడానికి, ఒకటి నుంచి పదో తరగతి వరకు భాషను నేర్పడానికి భాషా పండితులను నియమించాలి, అప్పుడే ఈ చట్టం ఉద్దేశ్యం నెరవేరుతుందని భావిస్తూ, ఈ బిల్లుకు నేను పూర్తిగా మద్దతు పలుకుతూ స్వాగతం చెబుతున్నాను.

1.00 మ.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, తెలుగు భాషను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో విధిగా బోధించాలి, నేర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లును అందరూ కూడా స్వాగతించినందుకు అందరికీ నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ప్రత్యేకంగా, సెంట్రల్ సిలబస్‌తో పనిచేస్తున్న స్కూళ్ళు, ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు కావచ్చు, సిబిఎస్‌సి సిలబస్ కావచ్చు, ఐసిఎస్‌సి సిలబస్ గావచ్చు, ఐబి, కేంబ్రిడ్జ్ సిలబస్‌తో పని చేస్తున్న స్కూళ్ళలో 1వ తరగతిలోనే తెలుగును ప్రవేశ పెడుతున్నాము. తరువాతి సంవత్సరం రెండవ తరగతికి, ఆ తరువాత సంవత్సరం 3వ తరగతికి తెలుగు వస్తూ ఉంటుంది. కాబట్టి, ఒకేసారి ఆ స్కూళ్ళలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు తెలుగును మనం అమలు చేయడం లేదు. ఈ సంవత్సరం 1వ తరగతిలోనే ప్రవేశపెడుతున్నాం.

అదే విధంగా 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు సెంట్రల్ సిలబస్‌తో పని చేస్తున్న స్కూళ్ళు, ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు కావచ్చు, సిబిఎస్‌సి సిలబస్ కావచ్చు, ఐసిఎస్‌సి సిలబస్ గావచ్చు, ఐబి, కేంబ్రిడ్జ్ సిలబస్‌తో పనిచేస్తున్న స్కూళ్ళలో 6వ తరగతిలోనే తెలుగును ప్రవేశ పెడుతున్నాం.

గౌరవ సభ్యులు రామచంద్ర రావు గారికి, గౌరవ సభ్యులు జాఫ్రీ గారికి నా విజ్ఞప్తి ఏమంటే, సెంట్రల్ సిలబస్‌లో పనిచేస్తున్న స్కూళ్ళలో 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు త్రిభాషా

సూత్రాన్ని అనుసరిస్తున్నారు. మనం కూడా దానినే అనుసరిస్తున్నాం. కాకపోతే, ఆ మూడు భాషలలో మన రాష్ట్రంలో తప్పకుండా తెలుగును చదువుకోవాలనే విషయాన్ని దీనిలో పొందుపరచడం జరిగింది. హైస్కూళ్ళలో, ఇతర మీడియంలలోని స్కూళ్ళలో, సెంట్రల్ సిలబస్ స్కూళ్ళలో 6 వ తరగతిలోనే మాత్రమే తెలుగును ప్రవేశ పెడుతున్నాం.

ఇతర మాధ్యమాలలో చదువుతున్న పిల్లలకు తెలుగులో అంత ప్రావీణ్యము, ప్రవేశము ఉండదని, ఉత్తీర్ణత మార్కులను ఇతర సబ్జెక్టులతో సమానంగా కాకుండా తగ్గించాలని గౌరవ సభ్యులు కోరడం జరిగింది. ఇప్పటికే అది అమలులో ఉంది. ఇతర మాధ్యమాలలో చదువుతున్న విద్యార్థులు 20 మార్కులను తెచ్చుకుంటే, దానిని ఉత్తీర్ణత చెందినట్లు మనం పరిగణించడం జరుగుతోంది. మేము నియమ, నిబంధనలను రూపొందించే క్రమంలో గౌరవ సభ్యులు చేసిన అన్ని సూచనలనూ, సలహాలనూ కూడా పరిగణనలోకి తీసుకొని వాటన్నింటినీ పొందుపరచడం జరుగుతుంది. తెలుగు భాషను కాపాడుకోవాలి, తెలుగు భాషను రక్షించుకోవాలి, తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకురావాలి, తెలుగు భాషను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేయాలి, దాని గొప్పదనాన్ని, దాని కమ్మదనాన్ని తెలియజేయలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక మంచి బిల్లును ఆమోదించాలని తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

**MR. CHAIRMAN:-** The question is:

"That the Telangana (Compulsory Teaching and Learning of Telugu in Schools) Bill, 2018 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 15, SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

**MR. CHAIRMAN:-** The question is:

"That Clauses 2 to 15, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and Clauses 2 to 15, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**SRI KADIYAM SRIHARI, DEPUTY CHIEF MINISTER (EDUCATION):-** I beg to move:

"That the Telangana (Compulsory Teaching and Learning of Telugu in Schools) Bill, 2018 be passed"

**CHAIRMAN:-** Motion moved. The question is:

"That the Telangana (Compulsory Teaching and Learning of Telugu in Schools) Bill, 2018 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

L.A.Bill No.3 of 2018:

**MR. CHAIRMAN:-** I request the Minister for Housing, Law and Endowments to move the Motion for taking into consideration the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018.

**SRI A. INDRA KARAN REDDY (MINISTER FOR HOUSING, LAW AND ENDOWMENTS):-** Chairman Sir, I beg to move:

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018 be taken into consideration"

**MR. CHAIRMAN:-** Motion moved. I request the Minister for Housing, Law and Endowments to explain the salient features of the Bill.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డిః–** అధ్యక్షా, న్యాయవాదుల సంక్షేమ నిధి మరియు న్యాయవాద గుమాస్తాల సంక్షేమ నిధి గురించి ఈ సవరణ బిల్లును తీసుకురావడం జరిగింది. న్యాయవాదుల గుమాస్తాలు పదవీ విరమణ చేసిన పిమ్మట, ఒక నిర్ధారిత మొత్తము జీవిత బీమా, గ్రూప్ పాలసీలు, భవిష్య నిధి, వైద్య సౌకర్యములు చెల్లించడం, మరియు న్యాయవాదుల గుమాస్తాలు మరణించినప్పుడు వారి ఆశ్రితులకు ద్రవ్య సహాయము అందించడం వంటి సంక్షేమ చర్యలను సమాకూర్చడం ద్వారా సదరు న్యాయవాద గుమాస్తాల ప్రయోజనము నిమిత్తము, న్యాయవాద గుమాస్తాల సంక్షేమ నిధి చట్టమును చేయడం జరిగింది.

1987వ సంవత్సరంలోని చట్టము ద్వారా వకాలత్‌పై రూ.6.00లు నిర్ణయించడం జరిగింది. 1988లో రూ.6.00ల నుండి రూ.8.00లకు, తదుపరి రూ.8.00ల నుండి రూ.12.00లకు పెంచడం జరిగింది. ఈ రూ.12.00లలో రూ.10.00లు న్యాయవాదులకు, రూ.2.00లు గుమాస్తాలకు

ఈ సంక్షేమ నిధిలో ఇచ్చేవారు. 2003లో రూ.12.00ల నుండి రూ.20.00లకు పెంచడం జరిగింది. 2006లో రూ.20.00ల నుండి రూ.30.00లకు పెంచడం జరిగింది. 2011లో రూ.30.00ల నుండి రూ.50.00లకు పెంచడం జరిగింది. ఇప్పుడు ఈ ఫీజును రూ.50.00ల నుండి రూ.100.00లు చేయడం మూలంగా రూ.86.00లు న్యాయవాదులకు, రూ.14.00ల గుమాస్తా సంక్షేమ నిధికి వెళ్ళడం జరుగుతుంది.

ఈ బిల్లు ద్వారా న్యాయవాదుల గుమాస్తాలకు వచ్చే బెనిఫిట్స్ చూస్తే, డెత్ బెనిఫిట్ రూ.2.00లక్షలు ఉంటుంది. పదవీ విరమణ బెనిఫిట్ సంవత్సరానికి రూ.3,000.00లు. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ రూ.30,000.00, చనిపోయినప్పుడు వారి ఆశ్రితులకు ఇచ్చే అంత్యక్రియల ఖర్చు రూ.10,000.00లు.

అదే విధంగా న్యాయవాదుల సంక్షేమం గురించి చూస్తే, వారికిచ్చే డెత్ బెనిఫిట్ రూ.3.00 లక్షలు, అంత్యక్రియల ఖర్చు రూ.10,000.00, ఫైనాన్షియల్ అసిస్టెన్స్ రూ.40,000.00, సస్పెన్షన్ ఆఫ్ ప్రాక్టీస్‌లో ఉన్నప్పుడు సంవత్సరానికి రూ.3000.00, లైబ్రరీ లోన్ రూ.10,000.00 ఉండే విధంగా నిర్ణయం చేయడం జరిగింది.

న్యాయవాదుల సంక్షేమానికి, న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమానికి సంబంధించి రెండు బిల్లులున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారిని కొందరు న్యాయవాదులు, కొందరు గౌరవ శాసన మండలి సభ్యులు కలిసినప్పుడు వారి వద్ద ఈ విషయమై ప్రస్తావనను తీసుకురావడం జరిగింది. ఈ సవరణతో వాళ్ళకు లబ్ధి కలిగించేందుకు ఈ బిల్లులు ప్రభుత్వం తీసుకురావడం జరిగింది.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు:–** అధ్యక్షా, నేను బార్ కౌన్సిల్‌లో స్టాట్యూటరీ మెంబర్‌ని. కాబట్టి, నేను ఈ బిల్లును స్వాగతిస్తున్నాను. ఈ సవరణ విషయమై బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ తరఫున కోరడం జరిగింది.

గతంలో న్యాయవాదులు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు రూ.1,00,000.00లు ఇచ్చేవారు. అడ్వకేట్ స్టాంప్‌లో రూ.50.00లు కడితే, దానిలో రూ.12.00లు అడ్వకేట్ క్లర్క్స్‌కు పోగా, మిగిలిన రూ.38.00లు అడ్వకేట్స్‌కు వచ్చేది. ఈ పద్ధతి చాలా కాలంగా కొనసాగుతూ ఉన్నది. అయితే, రూ.50.00లుగా ఉన్నప్పుడు అడ్వకేట్ చనిపోతే రూ.3,00,000.00లు ఇవ్వడం జరుగుతోంది. ఈ రోజు రూ.100.00 లు చేస్తున్నాం కాబట్టి, రూ.3,00,000.00 లను రూ.5,00,000.00లు చేస్తే బాగుంటుందని న్యాయవాదు లందరూ భావిస్తున్నారు. అంతే కాకుండా, ఎవరికైనా బైపాస్ సర్జరీ జరిగినా, హెల్త్ ఎయిల్‌మెంట్స్ ఉన్న వారికి రూ.40,000.00ల వరకు వెల్ఫేర్ ఫండ్ నుండి ఇస్తున్నాం. దీనికి అదనంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూ.25,000.00లను ఇస్తుంది. కాబట్టి, వెల్ఫేర్ ఫండ్ నుండి ఇస్తున్న మొత్తాన్ని రూ.60,000.00 చేయాలని న్యాయవాదులు కోరుతున్నారు. ఎందుకంటే, అందరికీ ప్రాక్టీసు మంచిగా నడవకపోవచ్చు. ఈ బిల్లును మేము స్వాగతిస్తున్నాము.

ప్రభుత్వం తరఫునుండి డిపాజిట్ చేసిన రూ.100.00 కోట్లపై వచ్చే వడ్డీని కూడా వెల్ఫేర్ ఫండ్‌కు అనుసంధానం చేస్తే, న్యాయవాదులకు రకరకాలుగా లబ్ధి కలుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తూ, రెండు బిల్లులను కూడా నేను స్వాగతిస్తున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب ہم دونوں بل کی تائید کرتے ہیں صاحب مگر ایک مسئلہ ہے جس پر منسٹر صاحب کی توجہ دلانا چاہتا ہوں۔ صاحب وہ مسئلہ یہ ہے کہ bifurcation کے بعد جو ہماری ریاست میں Lower Judiciary ہے Criminal Court and Civil Courts ہیں صاحب اس میں vacancies ہیں Judicial Officers, Magistrate, Civil Judges کے vacancies ہیں۔ صاحب bifurcation کے بعد یہ مسئلہ serious ہوگیا ہے۔ اس میں یہ ہورہا ہے کہ کئی Civil Court کے ججس 2 تا 3 کورٹس کا additional charge سنبھالے ہوئے ہیں۔ اس مسئلہ کو High Court level پر ریاست اپنے level پر High Court کیساتھ co-ordinate کر کے یہ vacancies fill up کر سکتے ہیں promotion کے ذریعہ یا direct recruitment کے ذریعہ۔ تو میں یہ چاہتا ہوں کہ Criminal Courts and Civil Courts میں Magistrate and Civil Judges کے جو بھی vacancies خالی ہیں ان کو آپ جلد سے جلد fill کریں تو بہتر ہوگا۔

**శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్:–** అధ్యక్షా, ఈ చట్టంలో మార్పుల కొరకు తీసుకువచ్చిన బిల్లును స్వాగతిస్తూనే, న్యాయవాద గుమాస్తాలు పదవీ విరమణ చేసినప్పుడు, వారికి సంబంధించిన జీవితబీమా పాలసీలు, భవిష్య నిధి, వైద్య సౌకర్యాలు, న్యాయవాద గుమాస్తాలు చనిపోయినప్పుడు వారి కుటుంబాలకు ఇచ్చే పరిహారంలో మార్పులు చేసి తీసుకువచ్చిన ఈ బిల్లు బాగుంది. గౌరవ సభ్యులు రామచంద్ర రావు గారు చెప్పినట్లు, ఈ చట్టానికి ముందు న్యాయవాద గుమాస్తాలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఈ బిల్లు వల్ల న్యాయవాదుల గుమాస్తాలకు మంచి లాభం కలుగుతున్నందున ఈ బిల్లును సమర్థిస్తూ, స్వాగతిస్తూ దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:-** నో, రిప్లై టు క్లారిఫికేషన్స్.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు జాఫ్రీ గారు , రామచంద్ర రావు గారు, గంగాధర్ గౌడ్ గారు ఈ బిల్లును స్వాగతించడం జరిగింది. రామచంద్ర రావు గారు కొన్ని సూచనలను చేయడం జరిగింది. వాటిని తప్పకుండా పరిగణనలోనికి తీసుకోవడానికి ప్రయత్నిస్తాం.

గౌరవ ముఖ్యమంత్రి గారు న్యాయవాదుల సంక్షేమం కొరకు రూ.100.00 కోట్లను డిపాజిట్ చేయడం జరిగింది. దాని మీద వచ్చిన వడ్డీని, జూనియర్ న్యాయవాదులకు, కోర్టుకు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్న న్యాయవాదులకు, లైబ్రరీ, స్టైపెండ్ వంటి కార్యక్రమాల కొరకు వినియోగించాలనే ఉద్దేశంతో, విధివిధానాల రూపకల్పన కొరకు అడ్వకేట్ జనరల్, లా సెక్రటరీ గార్లతో కమిటీ వేసి న్యాయవాదులతో, బార్ కౌన్సిల్‌తో మాట్లాడిన పిదప, వారు ఆ విధివిధానాలకు ఆమోదం తెలిపితే, జూనియర్ న్యాయవాదులను కూడా ప్రోత్సహించే విధంగా ఉంటుంది. ఈ విషయమై అతి తొందరలో నిర్ణయం జరిగే అవకాశముంటుందని తెలియజేస్తూ, గౌరవ సభ్యులు ఇచ్చిన సవరణలను ఉపసంహరించుకొని ఈ బిల్లుని ఆమోదించాలని కోరుతున్నాను.

**MR. CHAIRMAN:-** The question is:

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

**MR. CHAIRMAN:-** The question is:

"That Clause 2 to 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and Clause 2 to 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**SRI A. INDRA KARAN REDDY:-** I beg to move:

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018 be passed"

**CHAIRMAN:-** Motion moved. The question is:

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

L.A.Bill No.4 of 2018:

**MR. CHAIRMAN:-** I request the Minister for Housing, Law and Endowments to move the Motion for taking into consideration the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018.

**SRI A. INDRA KARAN REDDY (MINISTER FOR HOUSING, LAW AND ENDOWMENTS):-** Chairman Sir, I beg to move:

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 be taken into consideration"

**MR. CHAIRMAN:-** Motion moved. I request the Minister for Housing, Law and Endowments to explain the salient features of the Bill.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:-** అధ్యక్షా, ఈ బిల్లు కూడా న్యాయవాదుల గుమాస్తాల బిల్లు లాగానే ఉంటుంది. న్యాయవాదులు చనిపోయినప్పుడు వారి కుటుంబ సభ్యులకు రూ.3,00,000.00లు చెల్లిస్తారు. మిగతా బిల్లంతా ఒకే విధంగా ఉంటుంది.

**MR. CHAIRMAN:-** The question is:

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

**MR. CHAIRMAN:-** The question is:

"That Clause 2 to 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and Clause 2 to 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**SRI A. INDRA KARAN REDDY:-** I beg to move:

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 be passed"

**CHAIRMAN:-** Motion moved. The question is:

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

L.A.Bill No.5 of 2018:

**MR. CHAIRMAN:-** I request the Minister for Information Technology on behalf of the Chief Minister to move the Motion for taking into consideration the Telangana Police (Selection and appointment of Director General of Police (Head of Police Force) Bill, 2018.

**SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR INFORMATION TECHNOLOGY) (DEPUT-IZING THE HON'BLE CHIEF MINISTER):-** Chairman Sir, I beg to move:

"That the Telangana Police (Selection and appointment of Director General of Police (Head of Police Force) Bill, 2018 be taken into consideration"

**MR. CHAIRMAN:-** Motion moved. I request the Minister for Information Technology to explain the salient features of the Bill.

**శ్రీ కె. తారక రామారావుః–** అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్లు. ప్రధానంగా ఈ బిల్లు ఉద్దేశమేమంటే, ఏ రాష్ట్రంలోనైనా శాంతి భద్రతల అంశం అనేది ఆ రాష్ట్రం యొక్క అంశం. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ముగ్గురు సీనియర్ ఐపిఎస్ ఆఫీసర్లకు సంబంధించిన రిపోర్టును కేంద్రానికి పంపితే, కేంద్రం అందులోంచి ఒకరిని సూచించి, మన హెడ్ ఆఫ్ పోలీస్ అయిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుని వారు నియమించే విధంగా ప్రస్తుతం చట్టముంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని సవరించుకొని, ఎవరి రాష్ట్రాలకు సంబంధించిన డిజిపిని ఆ రాష్ట్ర ప్రభుత్వాలే నియమించుకునే విధంగా చట్టాలను తీసుకువచ్చాయి. అన్ని రాష్ట్రాలు కూడా దాదాపుగా ఈ సవరణను చేశాయి. ఇప్పుడు చివరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ చట్టానికి సవరణను తీసుకువచ్చింది. మన రాష్ట్రంలో ఉండే కాంపిటెంట్, సీనియర్ పోలీస్ ఆఫీసర్‌ని మనమే నియమించుకునే విధమైన నిర్ణయాన్ని మన ప్రభుత్వమే తీసుకునే విధంగా ఈ బిల్లుని తీసుకుని వచ్చాము.

1.20 మ. **శ్రీ ఎస్. రామచంద్ర రావుః–** అధ్యక్షా, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కూడా దీనికి వర్తిస్తుంది. All India Servicesని యుపిఎస్‌సి నిర్వహిస్తుంది. కాబట్టి, గతంలో ప్రమోషన్స్ కూడా వారి ఆధ్వర్యంలో జరిగేవి. కానీ, ఈ బిల్లు ద్వారా రాష్ట్రానికి ఆ అధికారం వచ్చింది. దాంతో రాష్ట్రాలకే డిజిపిని ఎంపిక చేసే అధికారం ఉంటుంది. సీనియారిటీ ప్రకారం ఎవరినీ ప్రమోట్ చేస్తే బాగుంటుందనేది రాష్ట్రాలకే ఒక అవగాహన ఉంటుంది. కాబట్టి, నేను ఈ బిల్లును స్వాగతిస్తున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! اس بل کو اس
لئے لیا گیا ہے سپریم کورٹ کے ایک فیصلے میں یہ ہوا تھا کہ ریاستی حکومت ڈی جی پی کو appoint کرتی ہے head of
Police Force کو appoint کرتے ہیں پہلے آپ Panel of UPSC کو بھیجیں اور پھر ان
کے clearance کے بعد appoint کریں۔ اس سے پہلے ریاستی حکومت کے پاس appoint کرنے کا حق تھا
۔ ریاستی حکومت ہی appoint کرتی تھی ۔ اور ریاستی حکومت promote کرتی تھی۔ جب ڈی جی پی کا
appointment ریاستی حکومت کرتی تھی تب extension کی بات آتی تھی تو سنٹرل گونمنٹ سے اجازت لیجاتی
تھی، اگر ان کے tenure کو extend کر رہے تھے تو صاحب سپریم کورٹ نے دو directions دیئے تھے، ایک
direction یہ تھا کہ UPSC کو بھیج کر selection process میں UPSC کو شامل کیا گیا اور دوسرا یہ ہے کہ
fixed tenure of two years اس سے پہلے یہ تھا کہ بعض ڈی جی پی 6 ماہ میں retire ہو رہے تھے کوئی 1 سال
میں کوئی ڈیڑھ سال میں اور کوئی 2 سال میں ریٹائرڈ ہو رہا تھا۔ اس بل میں سمجھتا ہوں کہ یہ جو caution لیا گیا ہے
۔Section 3(2) کہہ رہا ہے کہ Director General of Police head of Police Force
appointed under subsection one shall have a minimum tenure of two years subject to retirement in accordance to rules made in All India
Services Act, 1951 تو اس کا مطلب یہ ہوتا ہے کہ سنٹرل rules کے تحت ان کو 60 سال میں retire ہوتا ہے
۔2 سال کا banding نہیں رہے گا۔ اس میں یہ بھی تھا کہ جو پڑوسی ریاست ہے آندھرا پردیش' اس میں یہ کیا گیا تھا کہ
جس دن ایک DGP retire ہوا ان ہی کو پھر سے 2 سال کے لئے appoint کیا گیا تھا۔ تو وہاں کی Police
Froce میں discontent پیدا ہوا تھا۔ اس بل کا ہم welcome کرتے ہیں کیوں کہ اس پر ریاستی حکومت کا حق تھا
۔anti *status quo* کو restore کیا جا رہا ہے۔ اس میں کچھ نئی چیز نہیں لائی جا رہی ہیں۔ شکریہ

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః–** అధ్యక్షా, గతంలో ఉన్నటువంటి విధానాన్నే కొనసాగించేట్లుగా ఈ బిల్లుని ప్రవేశపెట్టడం జరిగింది. కాబట్టి, ఈ బిల్లుని స్వాగతిస్తున్నాను.

**శ్రీ కె.తారక రామారావుః–** అధ్యక్షా, సభ్యులెవరూ క్లారిఫికేషన్స్ అడగలేదు. అందరికీ ధన్యవాదాలు.

MR. CHAIRMAN:- The question is:

"That the Telangana Police (Selection and appointment of Director General of Police (Head of Police Force) Bill, 2018 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

**MR. CHAIRMAN:-** The question is:

"That Clause 2 to 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and Clause 2 to 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**MR. CHAIRMAN:-** Now, I request the Hon'ble Minister to move the motion for passing of the Bill.

**SRI K.T. RAMA RAO:-** I beg to move:

"That the Telangana Police (Selection and appointment of Director General of Police (Head of Police Force) Bill, 2018 be passed"

**CHAIRMAN:-** Motion moved. The question is:

"That the Telangana Police (Selection and appointment of Director General of Police (Head of Police Force) Bill, 2018 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

సభను తిరిగి మార్చి 27వ తేదీ, 2018 మంగళవారం ఉదయం 11 గంటలకు సమావేశమయ్యేందుకు వాయిదా వేయడమయినది.

(మార్చి 27వ తేదీ, మంగళవారం 2018న ఉదయం 11 గంటలకు సమావేశమయ్యేందుకు సభ మ.1.25ని.లకు వాయిదా పడింది)

* * *

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**